
ప్రకటనలకు( అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ లో చేరిన బీజేపీ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి



● 2లో

శనివారం 16 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 360 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కవిత అరెస్ట్



-ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో
-అరెస్ట్ చేసిన ఈడీ.. ఢిల్లీకి తరలింపు
-అనూహ్యంగా కవిత ఇంటికి ఈడీ అధికారులు
-కవితతోపాటు సిబ్బంది ఫోన్ల స్వాధీనం
-లోపలికెవరూ రాకుండా కేంద్ర బలగాల పహారా
-మధ్యాహ్నం 1.30 నుంచి తనిఖీలు, విచారణ..
-సాయంత్రం 5.20 గంటలకు అరెస్ట్
-అరెస్టుకు కారణాలతో 14 పేజీల సమాచారం
-అరెస్ట్ సమయంలో కవిత ఇంట్లో కేటీఆర్, హరీశ్‌రావు,
-ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ కేటీఆర్ ప్రశ్న
-సుప్రీంకోర్టు నుంచి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిక
-నేడు సుప్రీంకోర్టులో పిటిషన్: న్యాయవాది
-నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు



**హైదరాబాద్, మార్చి 15 (అక్షరం న్యూస్):**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం అనూహ్య పరిణామాల మధ్య ఆమెను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించారు. లిక్కర్ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో పీఎంఎల్‌ఏ యాక్ట్ ప్రకారం అరెస్టు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఊహించని విధంగా శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన ఈడీ బృందం సుమారు నాలుగు గంటలపాటు కవిత నివాసంలో సోదాలు నిర్వహించిన అనంతరం ఆమెను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో తనపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దంటూ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ విచారణలో ఉన్నందున.. ఆమెను అరెస్టు చేసే అవకాశం ఉండదని, ఈడీ బృందం సోదాలు నిర్వహించి ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని వెళ్తారని అంతా భావించినా.. అందుకు భిన్నంగా జరిగింది. ఈడీ అధికారులు కవిత నివాసంలోకి ప్రవేశించిన వెంటనే ఆమెతోపాటు ఇంట్లోని సిబ్బంది ఫోన్లను కూడా స్వాధీనం చేసుకోవడంతో లోపల ఏం జరుగుతుందనే విషయం బయటకు వచ్చేందుకు కొంత సమయం పట్టింది. కాగా, కవిత అరెస్టును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుబట్టింది. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. అరెస్టును సవాలు చేస్తూ కవిత తరపు న్యాయవాదులు శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. మరోవైపు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది.

మిగతా 2లో..

### 4% రిజర్వేషన్లను తొలగించడం..

## మోదీ, షా వల్ల కాదు

-అర్హులైన ముస్లింల ఇంటి వద్దకే రుణాలు, పథకాలు
-ఎక్కడ అవకాశం ఉన్నా వారి వాటా వారికి ఇస్తాం
-ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
-తెల్లవారుజాము దాకా హెూటల్స్, దుకాణాలకు అనుమతి





**హైదరాబాద్, మార్చి 15 (అక్షరం న్యూస్):**
"రాష్ట్రంలో ముస్లింలకు ఇస్తున్న 4 శాతం రిజర్వేషన్లను తొలగిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంటున్నారు. దీనిపై అయనకు స్పష్టంగా చెప్పదలచుకున్నా.. తెలంగాణ

మిగతా 2లో..

## మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో



-పోటెత్తిన బీజేపీ కార్యకర్తల సందోహం
-అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రధాని
-1.3 కిలోమీటర్ల పొడవునా పూల వర్షం
-మోదీ నినాదాలతో దద్దరిల్లిన పరిసరాలు
-ప్రసంగం లేకుండానే ముగిసిన కార్యక్రమం
-తెలంగాణలో లోక్‌సభ ప్రచారం షురూ
-నేడు నాగర్‌కర్నూల్‌లో ప్రధాని సభ

**హైదరాబాద్, మార్చి 15 (అక్షరం న్యూస్):**
దక్షిణాదిలో బీజేపీ అత్యధికంగా ఆశలు పెట్టుకున్న తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. దేశంలోకెల్లా అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గమైన మల్కాజిగిరిలో పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా భారీ రోడ్‌షో నిర్వహించారు. మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్‌రోడ్డు వరకు 1.3 కిలోమీటర్ల మేర అట్టహాసంగా సాగిన ఈ రోడ్ షోలో అడుగడుగునా పూల వాన కురిపిస్తూ బీజేపీ శ్రేణులు, అభిమానులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. మీర్జాలగూడ నుంచి పీవీఎన్ కాలనీ, సాయిరాం థియేటర్, వెంకటేశ్వర నగర్

మిగతా 2లో..

### బీఆర్ఎస్‌తో బీఎస్పీ

## పొత్తు ఖరారు..

ఏనుగు పార్టీకి నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలు

● 2లో

## నేడు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్




● 2లో

### మైనర్‌పై అత్యాచారం

## ఆరోపణలు

మాజీ సీఎంపై పోక్సో కేసు నమోదు



● 2లో

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి



**హైదరాబాద్, మార్చి 15 (అక్షరం న్యూస్):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆమెకు శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి( గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు సాదర స్వాగతం పలికారు. అక్కడ నుంచి కన్హా శాంతి వనం చేరుకున్న రాష్ట్రపతి శాంతి వనంలో మొక్క నాటారు.

# కవిత అరెస్ట్

ఇంట్లోకి ఎవరినీ రానివ్వకుండా..

శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఈడీ ప్రత్యేక బృందం.. మధ్యాహ్నం 1.30 గంటలకు కవిత ఇంటికి చేరుకుంది. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా నేతృత్వంలో 12 మంది అధికారుల ప్రత్యేక బృందంలో ఇద్దరు మహిళా అధికారులు ఉన్నారు. కవితతోపాటు ఇంట్లో ఉన్న సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఈడీ అధికారులు.. కేంద్ర బలగాల సహాయంతో గేటు వద్ద పహారా ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న కవిత తరఫు న్యాయవాదులు అక్కడికి వచ్చి.. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా వారు అడ్డుకున్నారు. కాగా, ఈడీ అధికారుల రాకను ఏమాత్రం ఊహించని కవిత.. ఒకింత షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత తేరుకుని దర్యాప్తు అధికారులకు సహకరించారు. వారి సూచన మేరకు తాను ఉపయోగిస్తున్న రెండు సెల్‌ఫోన్లను అప్పగించారు. ఈడీ బృందం అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సుమారు నాలుగు గంటలపాటు ఈడీ అధికారులు తనిఖీలు, విచారణ నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5.20 నిమిషాలకు కవితను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో మనీలాండరింగ్ కోణంలో పీఎంఎల్ఏ యాక్ట్ ప్రకారం కవితను అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్.. అరెస్ట్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఈసీఐఆర్/హెచ్ఐయూ - 2/14/2022లో మనీలాండరింగ్ అభియోగాలపై అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.

మొత్తం కారణాలు పొందుపరిచిన 14 పేజీలను కవిత భర్త అనిల్‌కుమార్‌కు ఈడీ అధికారులు అందజేశారు. కవిత అరెస్టును ధ్రువీకరిస్తూ ఈడీ సిబ్బంది ఇంటి గేటు వద్దకు వచ్చి చెప్పివెళ్లడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కవిత అరెస్ట్ సమయంలో ఆమె సోదరుడు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు పలువురు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆమె నివాసంలోనే ఉన్నారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని కేటీఆర్ ఈడీ అధికారుల్ని ప్రశ్నించారు. ఈడీ అధికారిణి భానుప్రియ మీనా తనిఖీలు పూర్తయినట్లు చెప్పారని, ఆ తర్వాత అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని, ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ చేస్తే... చట్టప్రకారం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈడీ అధికారుల్ని కేటీఆర్ హెచ్చరించారు. ఈరోజు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచేందుకు అవకాశం లేదంటూనే.. అరెస్టు అని చెప్పడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఉద్దేశ పూర్వకంగానే ఈడీ అధికారులు శుక్రవారం వచ్చారని, ఇది సరికాదని అన్నారు. సోదాలు ముగిసిన తర్వాత కూడా కుటుంబసభ్యులను ఇంట్లోకి రావద్దంటూ హుకుం జారీ చేయడమేంటని అధికారులను ప్రశ్నించారు. పార్టీ నాయకులను, కుటుంబ సభ్యులను ఇంటి లోపలికి రానివ్వకపోవడంతో స్థానిక పోలీసులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాసనమండలి అధికారులకు సమాచారమిచ్చి..

కవిత ఎమ్మెల్సీ కావడంతో ఆమె అరెస్ట్ సమాచారాన్ని ఈడీ అధికారులు శాసనమండలి అధికారులకు చేరవేసినట్లు తెలిసింది. సాయత్రం 7.10 గంటలకు కవితను తన నివాసం నుంచి ఆమె సొంత వాహనంలోనే పోలీస్ కాన్వాయ్‌తో శంషాబాద్ విమానాశ్రయానికి తీసుకెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తీసుకెళ్లారు. కాగా, కవితను విమానాశ్రయానికి తరలించే సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. పార్టీ శ్రేణులకు కవిత విక్టరీ సింబల్, పిడికిలి చూపించారు. వాహనంలో ఈడీ అధికారులతోపాటు కవిత భర్త అనిల్‌కుమార్ ఉన్నారు. విమానాశ్రయంలోనూ భర్తతో కవిత కొంత సమయం మాట్లాడారు.

పంచనామాలో పేర్కొన్న అంశాలివే..

కవిత అరెస్ట్ సమయంలో పంచనామాలో ఈడీ అధికారులు పూర్తి వివరాలు పొందుపరిచారు. బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఇద్దరు అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. మనీలాండరింగ్ యాక్ట్ -2002 ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కవితకు వివరించారు. ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ మీనా, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్.హెచ్.జోగేందర్, సుమిత్ గోయల్, ఇతర ఈడీ అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. అప్పటికే ఇంట్లో ఉన్న కవితకు తమను తాము ఈడీ అధికారులుగా పరిచయం చేసుకుని సెర్చ్ వారెంట్ చూపించారు. ఆమె నుంచి అనుమతి సంతకం తీసుకున్న అనంతరం తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం 1.45 గంటలకు ప్రారంభమైన తనిఖీలు సాయంత్రం 6.45 గంటలకు ముగిశాయి. తనిఖీల్లో భాగంగా కవిత నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్ట్ చేశారు. కాగా, సాయంత్రం 6గంటల ప్రాంతంలో కవిత సోదరుడు, న్యాయవాదులుగా చెప్పుకొంటూ సుమారు 20మంది చట్టవిరుద్ధంగా ఇంట్లోకి ప్రవేశించారని పంచనామాలో పేర్కొన్నారు. వారి గుర్తింపు కార్డులు చూపించాలని కోరగా.. వాగ్వాదానికి దిగారని తెలిపారు.

ఏ మాత్రం హడావిడి లేకుండా..

గతంలో కేంద్ర దర్యాప్తు అధికారులు కవితను విచారించేందుకు వచ్చిన సమయంలో ఆమె ఇంటి వద్ద ఎంతో హడావిడి ఉండేది. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు అక్కడికి చేరుకోవడం, భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసేవారు. కవిత నివాసానికి దారితీసే రోడ్డును చాలా దూరంలోనే బారికేడ్లు ఏర్పాటు చేసి.. అనుమతి లేని వారి రాకపోకల్ని అడ్డుకునేవారు. కానీ, శుక్రవారం అలాంటి పరిస్థితులు కనిపించలేదు. ఈడీ బృందం కవిత ఇంటికి చేరుకున్నా పోలీసుల హడావిడి కనిపించలేదు. సాయంత్రం అరెస్టపై ఈడీ ప్రకటన వెలువడ్డ తర్వాత వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ నేతృత్వంలో ఏసీపీ, కొంత మంది సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్లే సమయంలో ఎస్కార్ట్ సదుపాయం కల్పించారు. శంషాబాద్ విమానాశ్రయంలోనూ ముందుజాగ్రత్త చర్యగా కొంత భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఎప్పుడేం జరిగిందంటే...

ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఈడీ ప్రత్యేక బృందం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో రెండు వాహనాల్లో కవిత ఇంటికి చేరుకున్నారు.

గంట తర్వాత విషయం బయటకు రావడంతో న్యాయవాదులు, నేతలు అక్కడికి చేరుకున్నారు.

4 గంటలకుపైగా సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు.. కేసు విషయంలో ఆమెను ప్రశ్నించారు.

సాయంత్రం 5.20 గంటలకు కవితను అరెస్ట్ చేస్తున్నట్లు ఈడీ అధికారులు ప్రకటించారు.

సాయంత్రం 6 గంటల ప్రాంతంలో బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించిన కేటీఆర్, మరికొందరు.

6.45 గంటలకు ముగిసిన ఈడీ తనిఖీలు

అరెస్ట్ ప్రొసీజర్ అనంతరం సాయంత్రం 7.10 గంటలకు కవితను ఆమె నివాసం నుంచి శంషాబాద్ విమానాశ్రయం తరలించారు.

రాత్రి 8.15 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని,8.45 గంటలకు విమానంలో ఢిల్లీకి తీసుకెళ్లారు.

బీజేపీ పాలనలో ప్రత్యర్థులపై కక్షసాధింపు: కేటీఆర్

పదేళ్ల బీజేపీ పాలనలో రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధింపు చర్యల కోసం అధికారాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగపరచడం సాధారణంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో ఆరోపించారు. కవిత అరెస్టు విషయం కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఈడీ వ్యవహరించిన తీరు, ప్రదర్శించిన తొందరపాటు చర్యలకు సుప్రీంకోర్టులో సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. కచ్చితంగా ఈ నెల 19న జరిగే సుప్రీంకోర్టు విచారణలో ఈ అంశం పరిగణనలోకి వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈడీ స్వయంగా సుప్రీంకోర్టుకు ఇచ్చిన హామీని (అండర్ టేకింగ్) తుంగలో తొక్కిందని, చివరకు న్యాయమే గెలుస్తుందని పేర్కొన్నారు. ఈడీ అధికారులు కవితను ఢిల్లీకి తరలించిన నేపథ్యంలో.. కేటీఆర్ శుక్రవారం రాత్రి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కాగా, కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో.. ఈడీ అధికారులు చెప్పలేదని.. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా.. ఎన్నికల ముందు అరెస్టులేంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు.

బీఆర్ఎస్ ముఖ్యులతో కేసీఆర్ భేటీ

కవిత అరెస్టు నేపథ్యంలో ఏం చేద్దాం? అంటూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్యులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భేటీ అయ్యారు. నందినగర్‌లోని తన నివాసంలో హరీశ్ రావు, కేటీఆర్, సంతోషకుమార్‌తోపాటు ఒకరిద్దరు ఇతర నేతలతో సమావేశమయ్యారు. తదుపరి చర్యలపై వారితో చర్చించినట్లు తెలుస్తోంది.

## 4% రిజర్వేషన్లను తొలగించడం..

# మోదీ, షా వల్ల కాదు

కాంగ్రెస్ అడ్డా. ఇక్కడ రిజర్వేషన్లను తొలగించడం అమిత్ షాతోనే కాదు.. ప్రధాని మోదీ వల్ల కూడా కాదు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్లను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కల్పించిందన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో కేసులు వేయగా సీనియర్ న్యాయవాదులను నియమించిందని గుర్తుచేశారు. అంత కష్టపడి సాధించిన ఈ రిజర్వేషన్లను కాపాడే బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లింలకు ప్రాధాన్యం ఇస్తామని.. ఎక్కడ అవకాశం ఉన్నా వారి వాటా వారికి వస్తుందని చెప్పారు. వీసీల ఎంపికలోనూ పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ముస్లింల ఇంటి వద్దకే రుణాలు, పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు.

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఆయనకు సెక్రటరీగా జన్నత్ హుసేన్ ఉండేవారని.. ఇప్పుడు తనకు షానవాజ్ ఖాసిం ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ అలీ, టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా ముస్లింను నియమించామని వివరించారు.

మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని భర్తీ చేశామన్నారు. కాగా, హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి, మత సామరస్యం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్వేషాలు వ్యాపింపజేసేవారిని, ఇళ్లను కూల్చేవారిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఏఏపై కాంగ్రెస్ విధానం ఏమిటో సీఎం ప్రకటన చేస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. సమావేశానికి ముందు ముస్లిం అనాథ చిన్నారులకు సీఎం రేవంత్ బహుమతులు అందించారు. ఇఫ్తార్ విందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలిసారి నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు భారీగా హాజరయ్యారు. మహిళలూ పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎల్బీ స్టేడియం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ముస్లిం టోపీ పెట్టుకున్న ఫొటోతో భారీ కటౌట్‌లు ఏర్పాటు చేశారు. కాగా, రంజాన్ మాసం సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల వరకు హొటళ్లు, దుకాణాలు తెరిచి ఉంచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఉత్తర్వులు వెంటనే విడుదల చేయనున్నదని చెప్పారు.

## మైనర్‌పై అత్యాచారం

# ఆరోపణలు

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత బీఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత నెలలో బెంగళూరు ( %దీవఅస్త్రుశ్రీబతీబ% ) లోని తన నివాసంలో మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలపై అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 81 ఏళ్ల యడ్యూరప్ప తన కుమార్తెపై అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ కోరుతూ సిట్ ను ఏర్పాటు చేయాలంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం జరిగిన తరువాత యడ్యూరప్ప క్షమాపణలు చెప్పారని, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి కంప్లైంట్ తో అధికారులు యడ్యూరప్పపై కేసు పెట్టారు.

బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టంలోని సెక్షన్ 8 (లైంగిక వేధింపులకు పాల్పడటం), ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్ 354 (ఎ) (లైంగిక వేధింపు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై మాజీ సీఎం స్పందించారు. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తన కూతురిని తీసుకుని తన వద్దకు వచ్చారని చెప్పారు. వారు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దీంతో తాను ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇంత జరిగినా వారు తనకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థం కావడం లేదని యడ్యూరప్ప అన్నారు. వారి ఇబ్బందులు చూడలేక కొంత డబ్బు కూడా ఇచ్చినట్లు వివరించారు.

# బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్ర

**బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను మానసికంగా దెబ్బతీసేందుకు ఎమ్మెల్సీ కవిత అరెస్ట్**

**ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు**

**ఎన్నికల షెడ్యూల్‌కు ముందురోజు అరెస్ట్ చేయడం రాజకీయ దురుద్దేశమే**

**మాకు అరెస్టులు, వేధింపులు కొత్తకాదు**

**కవిత అరెస్ట్‌ను రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటాం**

**కవిత అరెస్ట్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు**

**నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు**

హైదరాబాద్,: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కవితను అరెస్ట్ చేయడం ద్వారా బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను మానసికంగా కుంగదీసి పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ఆ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది అప్రజాస్వామికం, అనైతికం, అక్రమమని, కవిత అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈడీ అధికారులు శుక్రవారం ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన నేపథ్యంలో హరీశ్‌రావు తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఒక రోజు ముందు అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ దురుద్దేశం, కుట్రపూరితమని పేర్కొన్నారు. ఏడాది క్రితం కవితకు సాక్షిగా నోటీసు ఇచ్చి, ఇప్పుడు అరెస్ట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా దెబ్బతీయాలన్న దురుద్దేశం, బురదజల్లాలనే పథకంలో భాగంగానే కవితను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని దుయ్యబట్టారు.

ప్రజాక్షేత్రంలో వారికి శిక్ష తప్పదు

కవిత అరెస్ట్‌ను కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కుగా హరీశ్‌రావు అభివర్ణించారు. ఈ రెండు పార్టీల దుర్మార్గమైన చర్యను ప్రజాక్షేత్రంలోనే ఎదుర్కొంటామని, ప్రజాక్షేత్రంలో ఆ రెండు పార్టీలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఉదయం సెర్చ్ అన్నారని, సాయంత్రానికి అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈడీ అధికారులు ముందుగానే ప్లాన్ చేసుకొని వచ్చారని, అరెస్ట్ చేసి తీసుకెళ్లేందుకు విమాన టికెట్లు కూడా ముందుగానే బుక్ చేసుకున్నారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవకాశం లేకుండా సాయంత్రం 6 తర్వాత అరెస్ట్ చేశారని వివరించారు.

బీఆర్ఎస్‌కు ఉద్యమాలు కొత్తేమీ కాదు

బీఆర్ఎస్ ఉద్యమాల పార్టీ అని, తమకు అరెస్ట్‌లు, వేధింపులు, కుట్రలు కొత్తవేమీ కాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇలాంటివెన్నో ఛేదించి రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. కవిత అక్రమ అరెస్ట్‌పై ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తూనే, న్యాయపరంగానూ ఎదుర్కొంటామని తెలిపారు.సుప్రీంకోర్టులో కేసు వేసి న్యాయపరంగా కొట్లాడుతామని చెప్పారు.

సుప్రీంలో కేసు నడుస్తుండగా అరెస్ట్ ఎందుకు?


పశ్చిబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కుటుంబసభ్యురాలిపై, నళిని చిదంబరంపై, కవితపై.. ఇలా మహిళలను ఈడీ అరెస్ట్ చేయొచ్చా? లేదా? అనే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ నడుస్తున్నదని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఈ కేసు సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణకు వచ్చిందని, 19కి వాయిదా పడిందని తెలిపారు. అయితే అంతకు ముందే ఈ కేసులో కవితపై తీవ్రమైన చర్యలు తీసుకోబోమని స్వయంగా ఈడీనే సుప్రీంకోర్టుకు తెలిపిందని గుర్తుచేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఇచ్చిన మాటకు విరుద్ధంగా, ఒక మహిళను శుక్రవారం రోజు, అదీ రాత్రిపూట అరెస్ట్ చేయడం కచ్చితంగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో మూడు రోజుల్లో ఈ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ ఉండగా అంత అర్జెంట్‌గా అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

పార్లమెంట్ ఎన్నికల్లో తమను దెబ్బతీయాలనే కుట్రతోనే అరెస్ట్ చేశారనేది రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమవుతున్నదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎమర్జెన్సీని మించిన పరిస్థితి ఇది అని, దౌర్జన్యంగా కవి త అరెస్ట్ జరిగిందని విమర్శించారు. కక్షసాధింపు రాజకీయాలకు, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కుట్ర: జగదీశ్‌రెడ్డి

కవిత అరెస్ట్‌ను రాజకీయ కుట్ర కోణంలోనే చూస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. కవితకు సంవత్సరమున్నర క్రితమే నోటిసులు ఇచ్చినా విచారణకు సహకరించారని తెలిపారు. బీజేపీ తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి, లొంగదీసుకోవడానికి, ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే కుట్రలు చేస్తున్నదని దుయ్యబట్టారు. గడిచిన పదేండ్లలో అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ నేతలకు నోటీసులు ఇవ్వడం, వారు బీజేపీలో చేరగానే వాటిని రద్దు చేయడం జరుగుతున్నదని చెప్పారు.. అదే పద్ధతిలో బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లొంగదీసుకోవాలని బీజేపీ ప్రయత్నం చేసిందని, కానీ దేశంలో బీజేపీకి కేసీఆర్ ఎదురునిలిచారని, అది సహించలేక దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు.



## టీఎస్ఆర్టీసీకి 5 జాతీయ పురస్కారాలు

హైదరాబాద్,: అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) ఏటా అందించే ప్రతిష్ఠాత్మకమైన ఐదు ఎక్స్‌లెన్స్ అవార్డులను టీఎస్ ఆర్టీసీ గెలుచుకున్నది. 2022-23 ఏడాదికి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర క్యాటగిరీల్లో ఈ పురసారాలు దకాయి.

న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవానికి ఏఎస్ఆర్టీయూ అధ్యక్షుడు, కేంద్ర రోడ్డు రవాణా, రహదారులశాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను అందజేశారు. జాతీయ స్థాయి అవార్డులు దకడం సంస్థకు ఎంతో గర్వకారణమని, ఇందుకు కృషిచేసిన 43 వేల టీఎస్ఆర్టీసీ కుటుంబ సభ్యులకు ఈ పురసారాలను అంకితం చేస్తున్నట్టు ఆ సంస్థ ఎండీ సజ్జనార్ ప్రకటించారు.



# నేడు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికలకు శనివారం నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్ ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్ సభతో పాటుగానే ఆంధ్రప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు.

ప్రస్తుత లోక్ సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్ ను సిద్ధం చేసింది.

గత లోక్ సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్ ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్- మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

## కాంగ్రెస్ లో చేరిన బీజేపీ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

జాతీయ భారతీయ జనతా పార్టీకి షాక్ తగిలింది. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్, ఇంచార్జి మున్షీ సమక్షంలో జితేందర్‌రెడ్డి, ఆయన కుమారుడు కాంగ్రెస్‌లో చేరారు. బీజేపీ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి మహబూబ్‌నగర్ నుంచి పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ ఆశించగా, భారతీయ జనతా పార్టీ నుంచి ఆయనకి నిరాశే ఎదురైంది. దీంతో అసంతృప్తికి లోనైన జితేందర్ కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు.

## బీఆర్ఎస్‌తో బీఎస్పీ


# పొత్తు ఖరారు..

**హైదరాబాద్, మార్చి 15 (అక్షరం న్యూస్):**

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ ) కలిసి పోటీచేయనున్నాయి. ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు.

కాగా, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు దేశంలో సెక్యులర్ విలువలు క్షీణించడం, దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ బలహీన పడటం, దళిత, నిమ్నవర్గాల అభ్యున్నతి తదితర అంశాలతోపాటు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు.

## అక్రమ మైనింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సోదరుడి అరెస్టు



పటాన్‌చెరు : అక్రమ మైనింగ్, క్వారీల నిర్వహణలో ఆరోపణలతో పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు, ఆ పార్టీ నేత మధుసూదన్‌రెడ్డిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయనను కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. అయితే మధుసూదన్‌రెడ్డి తరలింపును బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లక్డారంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కుటుంబం మైనింగ్ నిర్వహిస్తుండగా.. పదేళ్లుగా వారు అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. కాగా, ఇటీవల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అక్రమ మైనింగ్, క్వారీల నిర్వహణపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపాలని మంత్రి దామోదర రాజనర్సింహ.. జిల్లా కలెక్టర్‌ను, సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికార యంత్రాంగం గూడెం మధుసూదన్‌రెడ్డి నడుపుతున్న సంతోష్ శాండ్ స్టోన్ క్వారీ, స్టోన్ క్రషర్లపై దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వం మైనింగ్‌కు కేటాయించిన స్థలం కన్నా ఎక్కువ విస్తీర్ణంలో మైనింగ్ నిర్వహించడమే కాకుండా, ఆయనకు కేటాయించిన భూమిలోనూ ఎక్కువ మొత్తంలో మైనింగ్ చేశారని రెవెన్యూ, మైనింగ్ శాఖలు నివేదికలు సమర్పించాయి. ఈ మేరకు క్రషర్, క్వారీ యజమాని అయిన మధుసూదన్‌రెడ్డిపై రెండు నెలల క్రితమే పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి, క్రషర్లను మూసివేశారు. కాగా, అరెస్టును తప్పించుకునేందుకు, ముందస్తు బెయిల్ కోసం మధుసూదన్‌రెడ్డి పలు ప్రయత్నాలు చేశారు. మధ్యలో ఆయన సోదరుడు, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లడంతో అరెస్టును పోలీసులు వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ఇటీవలే ఎమ్మెల్యే తిరిగి రావడంతో మధుసూదన్‌రెడ్డిని అరెస్టు చేశారు.

# చలో హైదరాబాద్ సెక్రటేరియట్ ముట్టడి

## నేతకాని నాయకులు. హైదరాబాదులో అరెస్ట్

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 15(అక్షరం న్యూస్)**

నేతకాని మహర్ సంక్షేమ సంఘం. రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ గారు. మరియు రాష్ట్ర నాయకులు, హైదరాబాదులో అరెస్ట్ ఉదయమే హైదరాబాదులో నేతకాని మహర్ సంక్షేమ సంఘం. జాతీయ కన్వీనర్ బోర్లకుంట దీప కుమార్ గారిని హౌస్ అరెస్టు చేయడం మీకు తెలిసింద ఏందండి ఇది వెనుకాల ఉన్న ఉద్దేశం మొన్నిమధ్యనే, కేబినెట్లో వివిధ కులాల, సామాజిక వర్గాల వారికి,16. కార్పొరేషన్లు, కేటాయించిన, విషయం మీకు తెలిసిందే పై విషయం మీద నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ గారు, తీవ్ర దిగ్భ్రాంతికి లోనై మాకు నేతకాని కార్పొరేషన్ కేటాయించలేదని, అత్యవసర సమావేశం జరపడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర సమన్వయ కమిటీ. రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ గారితో పాటుగా, గొల్ల రాయమల్లు గారు, కలాలి నరసయ్య గారు కామెర శ్రీనివాస్ గారు కామెర ప్రకాష్ గారు, చర్చోప చర్చల అనంతరం, ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా వివిధ నేతకాని సంఘాల, నాయకులు మరియు రాజకీయాలకు అతీతంగా,నేతకానీ కులస్తులు, అందరూ కూడాను హైదరాబాదుకు, తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర నలుమూలాల నుండి, హైదరాబాదుకు తరలి, వచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు


తదనంతరం హైదరాబాదులోని ట్యాంక్ బండు వద్ద ఉన్న, డాక్టర్ బాబాసాహెబ్,అంబేద్కర్ గారి విగ్రహం వద్ద, పూలమాలలు వేసి, సెక్రటేరియట్ ముట్టడించే ప్రయత్నంలో, హైదరాబాద్ పోలీస్ అధికారులు, అందర్నీ కూడాను అరెస్ట్ చేయడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న, నేతకాని సామాజిక వర్గం, దాదాపుగా 20 లక్షల పైచిలుకు, ప్రజలం ఉన్నా గాని.. మమ్మల్ని గుర్తించకపోవడం, నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడంపై ధ్వజమెత్తారు. ఇట్లా నేను చెప్పాలంటే, మన సామాజిక వర్గానికి, సమస్యలు అనేకం, సాధించింది శూన్యం. ఒక్కొక్కటిగా అవన్నీ కూడా మనం నెరవేర్చుకుందాం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అందులో భాగంగా నేతకాని రాష్ట్ర అధ్యక్షులతో పాటుగా, రాష్ట్ర నాయకులందరిని కూడాను, పోలీసులు అరెస్టు చేసి, హైదరాబాదులోని ముషీరాబాద్ పోలీస్టేషన్లో నిర్బందించడం జరిగింది.నేతకాని కార్పొరేషన్ కోసం ధర్మ యుద్ధం. నేతకానిలు సిద్ధమని పిలుపునిచ్చారునేతకాని మహర్ సంక్షేమ సంఘం ( ఎన్ యం యస్ యస్) రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ జాతీయ కన్వీనర్ బోర్లకుంట దీపక్ కుమార్ లీగల్ అడ్వైజర్. రత్నం రాజేష్ నేహాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళాలి నరసయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు దూట శేషగిరి రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాయమల్లు రాష్ట్ర నాయకులు గోమాస రాజం






విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రామాటెంకి చిరంజీవి జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్ రాష్ట్ర నాయకులు జాడి ఈశ్వర్ దూట రవి కలాలి భీమయ్య నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు... రాగుల మల్లేష్ జనగాం లక్ష్మణ్ దుర్గం సమ్మయ్య దుర్గం రాజేందర్ జనగాం ఉపేందర్ జాడి వెంకటేష్ జనగాం నరేష్ జాడి పాపయ్య దుర్గం శ్రీనివాస్ సునారి సుధాకర్ గాంధర్ల సంతోష్ జాడి బానయ్య జాడి పోచయ్య జాడి రాజన్న గోదారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాపుల కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 15, అక్షరం న్యూస్.**

మున్నూరు కాపుల కలను సహకారం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సుల్తానాబాద్ మండల, పట్టణ మున్నూరు కాపు సోదరులు హర్షం వ్యక్తం చేశారు. సీ.ఎం. రేవంత్ రెడ్డి మున్నూరు కాపు సంక్షేమం కోసం కాపు కార్పొరేషన్ ప్రకటించడం తో శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు సుల్తానాబాద్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ లతో పాటు సంఘం నాయకులు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ను కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పట్టణ సంఘం తరపున ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ-మురళీ,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,సహచర మంత్రులకు సుల్తానాబాద్ మండల, పట్టణ మున్నూరు కాపు కుల సభ్యుల తరపున కృతజ్ఞ తలు తెలిపారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయము



**కొడకండ్ల,మార్చ్ 15(అక్షరం న్యూస్):**

కొడకండ్ల మండల కేంద్రంలో మ్రి.వీరేష్ అనే వ్యక్తి గత కొన్నిరోజుల క్రితం చనిపోవడం జరిగింది.ఆయన 10 వ రోజు కార్యక్రమానికి తనతో 2000 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు మ్రి.వీరేష్ కుటుంబానికి ఖర్చుల నిమిత్తం 8000 రూపాయల ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు మేటి హైమావతి, నర్మెట మంజుల,వందేమాతరం సోమన్న,బొమ్మరి బోయిన మహేందర్,నక్కసారయ్య,పెల్లి మహేందర్ తది తరులు పాల్గొన్నారు.అనంతరం వందేమాతరం సోమన్న మాట్లాడుతూ ఏ మిత్రునికి కష్టం వచ్చిన ఎల్లవేళలా మిత్రుల కష్ట సుఖాలలో పాలు పంచు కుంటామని కోరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యత కమిటీలదే..

**జిల్లా కలెక్టర్ ప్రియాంక అల**

**697 పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు 22.69 కోట్లు మంజూరు పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాయాలి**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.15/ అక్షరం న్యూస్**

జిల్లాలో డేటా ప్రకారం గుర్తించబడిన 697 పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు 22.69 కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ మరియు లోకల్ బాడీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపిడిఓ లు, అన్ని ఇంజనీరింగ్ విభాగాల అధికారులు మరియు డిఆర్డి డి ఓ,ఇతర అధికారులతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ జిల్లాలో 697 పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు వీటిలో మైనర్ మేజర్ రిపేర్లు, విద్యుదీకరణ, తాగునీటి వసతి కల్పన, బాలికల టాయిలెట్లు వంటి వాటిని గుర్తించి వీటిని త్వరిత గతిన పూర్తి చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే పనులు చేయించనున్నట్లు తెలిపారు. దీనికోసం జిల్లాలో గుర్తించబడిన 697 పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్ గా, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చైర్మన్గా, పాఠశాలలో ప్రతి తరగతి నుండి ముగ్గురు పిల్లల తల్లులు కమిటీ సభ్యులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ చైర్మన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుల పేరుతో ఉమ్మడి బ్యాంక్ ఖాతాను తెరవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. దీనికై కేటాయించబడిన నిధులను ఆయా బ్యాంక్ అకౌంట్లకు విడుదల చేయనున్నట్లుగా తెలిపారు. ఈ పని రేపు అనగా శనివారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కమిటీల ఏర్పాటును, బ్యాంక్ అకౌంట్ ని తెరవడంలోనూ ఎటువంటి అలసత్వము ప్రదర్శించకుండా వెంటనే పని పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే బాలికల టాయిలెట్లు నిర్మాణానికి సంబంధించి సంబంధిత ఎస్టిమేట్లను వెంటనే అప్లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంజూరైనటువంటి పనులను ఎటువంటి అలసత్వం లేకుండా నాణ్యతతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు నాణ్యతతో చేయించుకోవాలని, పనులలో నాణ్యత లోపానికి సంబంధిత ప్రధానోపాధ్యాయులు, కమిటీ అధ్యక్షులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. పాఠశాలలు పున: ప్రారంభ సమయానికి అన్ని మౌలిక వసతులతో పాఠశాలలు కళకళలాడాలని అధికారులను ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు మండల నోడల్ అధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో శ్రద్ధ తీసుకొని అన్ని పాఠశాలలను తిరిగి పనులన్నీ పూర్తయ్యేటట్లుగా బాధ్యత వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిడి ఓ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి, వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఎస్సీలు డిఈ లు, పాల్గొన్నారు.




**పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి**

ఈనెల 18వ తేదీ నుండి జిల్లాలోని 73 కేంద్రాలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే కేంద్రాలలో పారిశుధ్యం, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేటట్లుగా సంబంధిత ఎంపీడీవోలు శ్రద్ధ వహించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బందితోను, ఎంపీడీవో తోను సంప్రదించి మూడు రోజుల ముందు నుండే ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీటికి, టాయిలెట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా పరీక్షా పత్రాల గోప్యత ను పర్యవేక్షించునున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాలను సురక్షితంగా పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రాలకు తరలించడం, జవాబు పత్రాలను పరీక్షా కేంద్రాల నుండి పోస్ట్ ఆఫీస్ కు సురక్షితంగా తరలించటం లో సంబంధిత చీఫ్ సూపర్డెంట్లు పూర్తి బాధ్యత వహించాలని కేంద్రాల సూపర్డెంట్ లను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కొరకు 73 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 73 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 720 మంది ఇన్విజిలేటర్ లు, ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసినట్లు, ప్రతి కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఉండేటట్లుగా చుడాలన్నారు.. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలను సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం వెంకటేశ్వర చారి, అన్ని మండలాల ఎంపీడీవోలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డి ఆర్ డి ఓ విద్యా చందన పాల్గొన్నారు.

# 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు పూర్తి

## యూత్ అధ్యక్షుడు కృష్ణ...



**మెదక్, బ్యూరో, హత్నూర ,మార్చ్,15( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తమ శాయశక్తుల కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తికాకముందే ఐదు గ్యారంటీలు, గృహ జ్యోతి పథకంలో భాగంగా ఇంటికి 200 ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు లాంటి పథకాలు ప్రభుత్వం100 రోజులు పూర్తికాకముందే అమలుపరిచారని, ఇకమీదట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని అన్నింటినీ పూర్తి చేస్తాదని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని భీమా వ్యక్తం చేస్తూ తెలిపారు.

# కారుణ్యనియామకాల పత్రాల అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 15 అక్షరం న్యూస్:**

రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ ఫిట్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 13 మందికి కారుణ్య నియామకాల పత్రాలను శుక్ర వారము జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ -3 జీ ఎం ఎన్. సుధాకర రావు, ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లు అందజేశారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముున్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు, మీ కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.వో.టు.జి.ఎం జీ.రఘుపతి, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి.రావు, ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెకరెటరీ శ్రీనివాసరావు, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ గ్రంధి శ్రీనివాస్, డి.వై.పి.ఎం లు కే. మారుతి, గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సేవ కేంద్రాల పని తీరును పరిశీలించిన కలెక్టర్




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 15:**

మండల పరిషత్ కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించి ప్రజాపాలన సేవ కేంద్రాల పని తీరును, అలాగే ధరణిలో నమోదైన భూమి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ దరణిలో నమోదైన భూమి పెండింగ్ దరఖాసు లకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రజాపాలన కార్య క్రమంలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి దరఖాస్తుల నమోదు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండ సక్రమంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించడంతో పాటు నమోదు ప్రక్రియ పై ప్రతి రోజు రిపోర్టు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మేకల వరలక్ష్మినరేందర్, తహసీల్దార్ యుగేందర్, ఎం పిడివో గార్లపాటి శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నా



# అన్నారుగూడెంలో ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంఈఓ దామోదర్ ప్రసాద్..




**ఖమ్మం /తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం అన్నారగూడెంగ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో,ఆపాఠశాల వార్షికోత్సవంసందర్భంగా ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థులకు శుక్రవారం ఉదయం పాఠశాల స్థాయిలో చిత్రలేఖనంద్వారా వివిధ చిత్రాలను రూపొందించి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ప్రారంభించారు.విద్యార్థులు వివిధ రంగులతో రూపొందించిన పలు చిత్రలేఖన రూపాలను ఆయన వీక్షించి సంతృప్తి చెందారు, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ మాదినేని నరసింహారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,పాఠశాల సబర్డినేట్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# 13 లక్షల రూపాయలు పలికిన తైబజార్ వేలం.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి, అక్షరం న్యూస్.**



మున్సిపల్ తై బజార్ 2024-25, సంవత్సరం వేలం పాట 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ కు దక్కిందని కమిషనర్ కట్ల వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా సర్కారు పాటకు అదనంగా 13 లక్షల రూపాయలకు పొన్నం శ్రీనివాస్ పాడి దక్కించుకున్నారు. దీంతో తై బజార్ వేలం పాట పూర్తయినట్లు చైర్ పర్సన్ ప్రకటించారు.

# గుమ్లాపూర్ జడ్పీహెచ్. ఎస్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేసిన పూర్వ విద్యార్థి బీసవేణి రాజశేఖర్

**2017వ సంవత్సరము నుండి పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందచేస్తున్న పూర్వ విద్యార్థి బీసవేణి రాజశేఖర్**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 15 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్.,కంపాక్స్,పెన్నులు,పెన్సిల్ లను పూర్వ విద్యార్థి బిసవేణి రాజశేఖర్ గౌడ్ అందచేశారు. గుమ్లాపూర్ జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థి రాజశేఖర్ గౌడ్ గత ఎనిమిది సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష లకు సంబంధించిన వస్తువులు ఇవ్వడం జరుగుతుంది. పూర్వ విద్యార్థి రాజశేఖర్ గౌడ్ తను చదువుకున్న స్కూలుకు ఏదో ఒక సాయం చేయాలని గత ఎన్నో సంవత్సరాలు నుండి పిల్లలకుఇలా ఇవ్వడం ఇస్తున్నారు.మాజీ గ్రంధాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి చేతులమీదుగా 2017 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఇలా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమం.లో పాఠశాల హెడ్ మాస్టార్ రవీందర్ రెడ్డి,సంకరి మోహన్, సందవేణి రాయమల్లు, మరియు పాఠశాల ఉపాధ్యాయలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండలం మైనారిటీ విభాగం అధ్యక్షులు గా జహంగీర్ నియామకం

**జహంగీర్ ని నియమించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి /కరీంనగర్,మార్చి 15 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు గా జహంగీర్ నియామకం అయినారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షునిగా మహమ్మద్ జహంగీర్ ని సన్మానించి, నియామక పత్రాన్ని అందజేసినారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తనను నియామకం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి, తన నియమకానికి సహకరించిన చొప్పదండి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం ని, కృషిని అందచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కాన్షిరాం 90 జయంతి వేడుక

- **చొప్పదండి అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి కార్యక్రమం**
- **అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



చొప్పదండి /కరీంనగర్, మార్చి 16 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ అద్వర్యంలో మన్యశ్రీ కాన్షీరామ్ 90 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అతిథులు కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నిజమైన వారసుడు అంబేద్కర్ ఆలోచన విధానమే బహుజనల విముక్తి మార్గమని నమ్మి తను చేస్తున్నటువంటి సైంటిస్టులు ఉద్యోగాన్ని వదిలి, కుటుంబాన్ని కూడా వదిలిపెట్టి బాబాసాహెబ్ బాటలో కోట్లాదిమందిని నడిపించిన కార్యశీలి మాన్యవర్ కాన్షీరామ్ రాజ్యాధికారానికి రాని జాతి అంతరించిపోతుంది అన్న బాబాసాహెబ్ హెచ్చరికలను స్వీకరించిన కాన్షిరాం పార్లమెంటుకు నడువు! ని కాళ్ళ మీదనే నడువు! అనే నినాదం ఇచ్చాడని,

ఏ సమాజంలో రాజకీయతర సామాజిక మూలాలు బలంగా ఉండవో ఆ సమాజం రాజకీయంగా విజయవంతం కాలేదని,రాజకీయంగా కొన్ని సీట్లు గెలిచి అధికారంలోకి వచ్చిన దాన్ని శాశ్వతంగా నిలుపుకోలేము అన్నాడుని అన్నారు.

ఏ జాతి ఎంత కార్యశీలంగా ఉందో వారి కి అంత భాగస్వామ్యం లభిస్తుందని, ఏక్ ఓటు ఏక్ నోట్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా సైకిల్ పై యాత్ర చేశారు ఒక మహిళను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలిపించగలిగాడు భారతదేశంలో విప్లవత్మక రాజకీయాలకు పునాదులు వేశాడు అని ఆయన విశిష్టత పట్ల కొనియాడారు.

ఇట్టి కార్యక్రమంలో, కౌన్సిలర్ నాయకులు కొత్తూరి మహేష్, దండే కృష్ణ,మాజీ ఎంపీటీసీ తోడేటి రత్నం, రాజలింగం, అంజయ్య, శ్రీనివాస్, అనిల్, నరేష్ రావణ్, హరీష్, రిషి, శ్రీనాథ్,మల్లేశం, లచ్చయ్య, రజాక్, అశోక్, ప్రశాంత్,రామారావు,కార్తిక్, రిషి,తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన సత్రానికి 25 క్వింటాళ్ల బియ్యం వితరణ

- ప్రతి ఏటా ఇస్తున్న ఐ టి సి పి ఎస్ పి డి యాజమాన్యం
- ఐటీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి
- పాల్గొన్న ఐ టి సి యాజమాన్యం యూనిట్ ప్రతినిధి చంగల్ రావు,ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మార్చి 15/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఐ టి సి పి ఎస్ పి డి యాజమాన్యం 25 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేశారు. వచ్చేనెల ఏప్రిల్ 17 తారీకు శ్రీరామనవమి, 18 వ తారీకు పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని బియ్యాన్ని వితరణగా అందజేసినట్లు ఐ టి సి పి ఎస్ పి డి యూనిట్ బాధ్యులు చంగల్ రావు తెలిపారు. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐటీసీ యాజమాన్యం ప్రతి సంవత్సరం దేవస్థానానికి బియ్యాన్ని అందజేస్తున్నట్లు, అదేవిధంగా దేవస్థానానికి పలు విధాలుగా ఐటీసీ యాజమాన్యం సహాయ సహకారాలు అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 15 /అక్షరం న్యూస్ : పట్టణంలో కునవరం రోడ్ నందు జరుగుతున్నటు వంటి కరకట్ట పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, నవాబ్,నర్రా రాము, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, కావూరి గోపి తదితరులు పాల్గొన్నారు...

# రంజాన్ కిట్లను అందజేసిన జమాల్ ఖాన్




భద్రాచలం/ మార్చి 15/ అక్షరం న్యూస్ : ఉపవాస దీక్షలు చేస్తున్న పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కూనవరం మండలంలోని కూనవరం, భీమవరం, టేకుల బోరు గ్రామాలకు మరియు విఆర్ పురం మండలంలోని 10 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం కేజీ కందిపప్పు కేజీ పంచదార ఉప్పు మంచి నూనె ప్యాకెట్ కారం నిత్యవసర వస్తువులను అందజేశారు. కూనవరం మండలంలో 60 కుటుంబాలకు ఇదే తరహాలో రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయని పేదవారి ఆకలి తప్పులను తెలుపుతూ ధనిక వర్గాల వారికి అవగాహన కలిగిస్తూ అల్లా సన్నిధికి తోడ్పడేలా ఉంటాయన్నారు. రోజూ వారి పనులు చేసుకొని కష్ట పడే శ్రామికులు ఉపవాస దీక్షలు చేయటం కొంత వరకు ఇబ్బందులు ఉంటాయని సమస్యను దృష్టిలో పెట్టుకొని తనవంతు ఈ చిరు సాయం అందిస్తున్నామని జమాల్ ఖాన్ తెలిపారు. తనకు కలిగిన దానిలో నుండి పొరుగు వారికి ఎంతో కొంత సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం గ్రామ పెద్దలు సర్పరాజ్, ముస్లిం కమిటీ సభ్యులు, మరియు కూనవరం మజిద్ కమిటీ సూఫీ, షరీఫ్, రజాక్ తదితరులు పాల్గోన్నారు.

# బిజెపి పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు

- **మున్సిపల్ చైర్ పర్సన్ :కాపు సీతాలక్ష్మి**
- **రాజకీయ లబ్ధి కోసమే కవితక్క అరెస్టు టీబీజీకేఎస్ నాయకులు :కాపు కృష్ణ**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి. 15/ అక్షరం న్యూస్బీ బిజెపి పిట్ట బెదిరింపులకు భయపడేది లేదని, రాజకీయ లబ్ధి కోసమే కవిత ను అరెస్టు చేసారని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ నాయకులు కాపు కృష్ణ ఆరోపించారు. అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే జరిగినటువంటి కుట్ర ఇదని,కవితక్క ఈడి అరెస్టు చేయటం అన్యాయమని, కవితకు తెలంగాణ సమాజం అండగా ఉంటుందని, ముందుస్తూ ప్రణాళికతోనే ఆమెను అరెస్టు చేయడం జరిగిందని, ఈ అరెస్టు ఎమర్జెన్సీ నీ తలపిస్తుందని అన్నారు. ఉదయం నుండి ఎంక్వయిరీ అని చెప్పి కోర్టు సమయం దాటిన తర్వాత అరెస్టు చేయడం అప్రజా స్వామీకమని, ఎన్నికల ముందు ఇలా వ్యవహరించడం తప్పుడు చర్య అని,ఈ అరెస్ట్ ను కండిస్తున్నామన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం : దుద్దాల లక్ష్మీనారాయణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 15/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా దుద్దాల లక్ష్మీనారాయణ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ రోడ్ షోకు పార్టీ నాయకులతో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా దుద్దాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బీజేపీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓడిపోవడం ఖాయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, రంగారెడ్డి జిల్లా యువ మోర్చా కార్యవర్గ సభ్యులు గోవిందు గారి క్రాంతి, ఉపాధ్యక్షులు దండోట్టికర్ నాగేష్, ప్రధాన కార్యదర్శిలు గోవిందిగారి శివరాజ్, డాకురి నవీన్, యువ మోర్చా అధ్యక్షులు కావలి సురేందర్ ముదిరాజ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సొంటి చంద్రశేఖర అప్ప, కిసాన్ మోర్చా అధ్యక్షులు దుద్దాల మల్లేష్, శివరాజ్, మహేష్, చెన్నయ్య, శేఖర్, రవీందర్, అనిల్ రెడ్డి, మల్లేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో మంచినీటి సమస్యలు పరిష్కరిస్తాం: మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 15/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అన్నారు. కార్పోరేషన్ క్యాంప్ కార్యాలయంకు ఒకటవ వార్డు శివసాయి నగర్ కాలనీ నుంచి పలువురు మహిళలు విచ్చేసి నీటి సమస్య, నూతన పైప్ లైన్ వేసిన వాటికి ఇంటింటికి కనెక్షన్ ఇవ్వాలని రాత పూర్వకముగా పత్రము మేయర్ కు అందించారు. ఈ విషయం పై మేయర్ సానుకులంగా స్పందించి అధికారులు జనరల్ మేనేజర్, మేనేజర్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే వారికి కనెక్షన్ ఇవ్వాలని కోరారు.

# ప్రధాని మోడీ సభకు తరలిన బీజేపీ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 15/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో కాటేధాన్ బీజేపీ పార్టీ కార్యాలయం నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన మిర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరి రోడ్డు వరకు జరగబోయే విజయ సంకల్ప రోడ్ షో నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొని బీజేపీ కార్యకర్తలకు విజయ సంకేతం ఇచ్చే కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆడికే జనార్ధన్ సమక్షంలో భారీగా కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి... మాల మహానాడు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 15/ అక్షరం న్యూస్ :

స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ..... ఏజెన్సీ లో ఉన్న అర్హులైన ఎస్సీ , బీసీ, మైనార్టీల పేద ప్రజలకు ప్రతి కుటుంబానికి డబల్ బెడ్ రూములు ఇల్లు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో ప్రతి ఒక్క అధికారులకి వినతి పత్రాలు అందించి అలిసిపోయామని ఆవేదన వ్యక్తపరిచారు. పేదల సంక్షేమం కోసం ఏర్పాటైన ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన నిరుపేదలకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు. లేడిపక్షంలో మాల మానాడు ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రామకృష్ణ, రాంబాబు, దుర్గారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, సామెల్ ఇతరులు పాల్గొన్నారు



# మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్షిప్ సమీపంలో పేలిన గ్యాస్ సిలిండర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 15/ అక్షరం న్యూస్ : ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతమై సిలిండర్ పేలిన సంఘటన గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి కాలనీ ప్రధాన రహదారిపై సమీపంలో ఎ ఎస్ నార్త్ స్నాక్స్ మరియు స్వీట్స్ పక్కన పండ్ల బండి ఏర్పాటు చేసుకోని వ్యాపారం చేస్తున్నారు. కాగా శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో విద్యుత్ వైర్లు తగిలి విద్యుద్ఘాతమైంది. దీంతో గ్యాస సిలిండర్ పేలింది. సమయానికి మణికొండ మున్సిపాలిటీ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ వచ్చి సకాలంలో మంటలను ఆర్పి వేశారు. అదే సమయంలో షాపులు ఓపెన్ చేయకపోవడంతో ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు కానీ చుట్టుపక్కల వారంతా పెద్ద ఎత్తున భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న నార్సింగి సిఐ హరికృష్ణా రెడ్డి, ఎస్సై సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

## విఐపి గెస్ట్ హౌస్ వద్ద వడ్డేపల్లి రామచందర్ కు ఎన్టిపిసి ఈడి సత్కారం



జ్యోతి నగర్ మార్చ్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర శుక్రవారం రాత్రి ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ కు చేరుకోగా రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంగం పాండు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేస్తారు అనంతరం సాలువాతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్ధర్ పాల్గొన్నారు. అనంతరం రామగుండం సిపి శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ఇతర రెవెన్యూ అధికారులు సత్కరించారు. నాలుగు రోజుల క్రితం ఎన్టీపీసీ రామగుండంలో ఉద్యోగం చేస్తున్న వడ్డేపల్లి రామచందర్ ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యునిగా ఢిల్లీలో పదవీ బాధ్యతలు చేపట్టి తొలిసారిగా రామగుండం ఎన్టిపిసికి తీసుకు రావడం విశేషం. ఎన్టిపిసి మిలీనియం హాల్ లో శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ రామగుండం సిపి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## బదిలీపై వెళ్తున్న మైనింగ్ ఏడి సాయినాథ్ కు సన్మానం



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 15 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న సాయినాథ్ ఖమ్మం జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, జిల్లా అధికారులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి జిల్లాలో సుదీర్ఘకాలం పాటు మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాయినాథ్ సేవలను వారు కొనియాడారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ లాభాలు, నష్టాలపై

# వినియోగదారులకు అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలి
- వినియోగదారుల ఆలోచనా విధానంలో మార్పు రావాలి
- వస్తువుల కొనుగోలు సమయంలో వస్తువు ధర, నాణ్యతను పరిశీలించాలి
- సేవా లోపం, వస్తు లోపం జరిగినప్పుడు నష్ట పరిహారం పొందవచ్చులి
- కొన్న వస్తువులకు సరి అయిన బిల్లు తీసుకున్నప్పుడు నష్ట పరిహారం పొందే అవకాశం ఉంటుంది
- ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కులు, కేసుల పరిష్కారం సమర్థవంతంగా నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -15 అక్షరం న్యూస్బీ

వినియోగదారులు తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలిసి ఉండాలనీ అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ఆధునిక కాలంలో నూతనంగా ఏర్పడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లాభాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండి సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని తెలిపారు.ముఖ్యంగా బ్యాంకు, వ్యక్తిగత వివరాలను, ఓటిపి లను ఎవరికి షేర్ చేయకూడదని, ఇలా చేయడం వల్ల ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్, మోసపూరితమైన చర్యలు,కేసులు అత్యధికంగా నమోదు అవుతున్నాయని అన్నారు.మనం చెల్లించిన మొత్తానికి నాణ్యమైన వస్తువులను పొందడం వినియోగదారుల హక్కు అని, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉంటే నష్ట పోకుండా ముందు జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు యొక్క నాణ్యతను పరిశీలించాలని, ప్రకటనలకు ఆకర్షితులై మోసపోకూడదని, తప్పనిసరిగా సరి అయిన బిల్లు తీసుకోవాలని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.మనం జాగ్రత్తగా లేకుంటేనే అవతలి వ్యక్తి మోసం చేయడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, కొంటున్న ప్రతి వస్తువుపై ముందుగానే అవగాహన కలిగి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న వాటిని ఎంపిక చేసుకోవాలని, జాగ్రత్తలు పాటించి మోసపోయిన సందర్భంలో అట్టి వస్తువు, సేవలపై వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చని తెలిపారు.ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు నాణ్యత లేదనో, ధర ఎక్కువగా తీసుకున్నారనో, ముగింపు తేదీ గడిచిందనో, తూకంలో తేడా ఉందని నిర్ధారణకు వచ్చినప్పుడు జిల్లా కేంద్రంలో ఉండే వినియోగదారుల ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.తూకంలో మోసాలపై స్థానికంగా ఉన్న తూనికలు, కొలతల శాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేయాలని,వారు చర్యలు తీసుకోని సందర్భంలో వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాల న్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మొబైల్ ఓటీపీ షేరింగ్, గేమ్ యాప్స్, ముఖ్యంగా పిల్లలు మొబైల్ ఫోన్ ఉపయోగించేటప్పుడు పరిశీలించడం, వినియోగదారుల హక్కులు, రక్షణ చట్టాలపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లైతే భవిష్యత్తులో వారు మోసపోకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలిపారు. అనంతరం లితెలంగాణ వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోనీ,రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కుంట, పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్,జిల్లా లీగల్ మెట్రాలజి ఇన్స్పెక్టర్ కె.విశ్వేశ్వర్ మాట్లాడుతూలి వినియోగదారుల హక్కులు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ, 2019 వినియోగదారులచట్టం ప్రకారం సీ.సీ.పీ.ఏ. (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ), సి.డి.ఆర్.సి (కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రీడ్రెసెల్ కమిషన్)లు వినియోగదారులకు హాని, నష్టం జరిగినప్పుడు రక్షణ, చట్టబద్ధత కలిగిస్తాయని అన్నారు.వినియోగదారులు మోసపోకుండా, మోస పోయిన సందర్భంలో తీసుకోవల్సిన అంశాలపై సంభందిత అధికారులు ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ రూపొందించిన కరపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివైఎస్.ఓ.సురేష్,ఆర్.టీ.వో.

రంగారావు,ఎల్.డి.ఎం.వెంకటేష్,వివిధ శాఖల జిల్లాఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం...ఎంపీ రవిచంద్ర

### లోకసభ ఎన్నికలకు ముందు

### రాజకీయ కక్షతోనే అరెస్టు...ఎంపీ రవిచంద్ర



ఖమ్మం/ తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని, సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా రేపో ఎల్లుండో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో..ఈ డీ సోదాలపేరుతో అరెస్టు చేయడం తెలంగాణ ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.రాజకీయ సీరియల్ తలపించేలా ఇన్నిరోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ తీరా లోకసభ ఎన్నికలకు ముందు అకారణంగా అరెస్టు చేయడం రాజకీయ కక్షలకోసం కేంద్ర ప్రభుత్వ



సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు. ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకుపోయిన రాష్ట్రాన్ని చెల్లా చెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతలు పన్నిన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు

రాజకీయ కుయుక్తులతో తెలంగాణ సాధకుడు కేసీఆర్ మనోధైర్యాన్ని ఇంచుక మందం కూడా కదిలించలేరని, ఇటువంటి ఎన్నో ఆటుపోట్లను చూసిన ఉక్కుగుండె కేసీఆర్ ది అన్నారు.ఇటువంటి చర్యలకు బెదిరేదిలేదనీ, ఎంఎల్సీ కవితకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలుస్తుందని స్పష్టం చేసారు.ఈ వ్యవహారం పై చట్టసభల్లోన్యాయస్థానాల్లో పోరాడుతామన్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామ్ చందర్ కు ఘన స్వాగతం..

### మంగళ హారతి స్వాగతం పలికిన సంధ్యారాణి

జ్యోతి నగర్ మార్చి 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా నియమితులైన వడ్డేపల్లి రామచందర్ బాధ్యతలు తీసుకొని తొలిసారిగా రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి రావడంతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. రామగుండం క్రాస్ రోడ్డు వద్ద బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. మంగళ హారతులతో స్వాగతం పలికి ఆయనకు సాల్వాలతో సన్మానించారు. అనంతరం ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వడ్డేపల్లి రామచంద్ర పూలమాల వేశారు. అక్కడి నుండి ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఓపెన్ టాప్ జీప్ పై బ్యాండ్ మేళాలతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం రాత్రి కి చేరుకున్న జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ చందర్ కు ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండు పలు విభాగాల అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు, రామగుండం క్రాసింగ్ నుండి బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి, జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ క్యాథమ్ వెంకటరమణ పైతరి రాజు అయోధ్య రవి రావుల రాజేందర్ బి ఎం ఎస్ అధ్యక్షుడు సాగర్ రాజ కందుల పోషం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాథోడ్ మహేందర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.





## తాళం వేసిన ఇళ్లే టార్గెట్

## రెండు తులాల నెక్లెస్10,000 నగదు అపహరణ




రాజన్న సిరిసిల్ల/ గంభీరావ ుపేట /మార్చి15 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తులు రెండు తులాల బంగారం10,000 నగదు ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది గ్రామానికి చెందిన జక్కుల మల్లేశం ఉదయం 11 గంటలకు తన భార్యతో కలసి ఇంటికి తాళం వేసి జనగామలో ఎంగేజ్మెంట్ కు వెళ్లగా తిరిగి శనివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండడం గమనించి ఇంట్లోకి వెళ్లి చూస్తే బీరువాతాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు నెక్లెస్ పదివేల నగదు దొంగతనం చేశారని తెలిపారు,ఇదే గ్రామానికి చెందిన పొన్నాల శ్రీదేవి.జక్కుల బాలవ్వ.మరియు ఖజానా బేగం ఇంట్లో కూడా దొంగతనం జరిగిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై రామ్మోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

# ఏ పార్టీలో చేరాల్సిన అవసరం లేదు

**పార్టీ మార్పు పుకార్లపై మండలి ఛైర్మన్ గుత్తా**

నల్లగొండ,మార్చి15 అక్షరం న్యూస్:

పార్టీలకు సంబంధం లేని రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నానని ఏ పార్టీ జెండా కప్పుకోవాల్సిన అవసరం తనకు లేదని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కొత్తగా ఇప్పుడు ఏ పార్టీ కండువా కప్పుకోవాల్సిన అవసరం నాకు లేదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో చేరాలని తన కుమారుడు అమిత్‌కు ఆ పార్టీ నేతల నుంచి ప్రతిపాదన వచ్చిన మాట వాస్తవమేనన్నారు. అయితే ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. కొందరు నేతలు సహకరించకపోవడంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేయవద్దని అమిత్ నిర్ణయించుకున్నాడని చెప్పారు. సీఎం రేవంత్ బంధువైనప్పటికి తాను అసెంబ్లీ సమావేశాల్లో మినహా సీఎం రేవంత్ రెడ్డిని ఎక్కడా కలవలేదన్నారు. జమిలి ఎన్నిక విధానంపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను లోతుగా అధ్యయనం చేశాక స్పందిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నా రంటూ గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై గుత్తా సుఖేందర్ రెడ్డి పుల్‌స్టాప్ పెట్టారు. సీఎం రేవంత్ రెడ్డిని మీటింగుల్లో మాత్రమే కలిసినట్లు తెలిపారు. అమిత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లే విషయం తనకు తెలియదన్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్తున్నాడు అనేది ప్రచారం మాత్రమే అని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయిలో నిర్మాణ లోపం ఉందన్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీకి అమిత్ దూరమని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## పెద్దపల్లి టిక్కెట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ

- **ఇప్పటికే పార్టీలో చేరిన సిట్టింగ్ ఎంపి బొర్లకుంట వెంకటేశ్**
- **టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్న తాజా ఎంపి**
- **మాదిగలకే కేటాయించాలని కొందరి డిమాండ్**

పెద్దపల్లి,మార్చి15అక్షరం న్యూస్:

పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్‌లో చేరినా ఎందుకనో కాంగ్రెస్ జాబితాలోఆయన పేరు చోటు చేసుకోలేదు. ఆయన కాంగ్రెస్‌లో టిక్కెట్ హామీ పొందిన తరవాతనే చేరారని అంటున్నారు. ఇప్పటికే పలు స్థానాల్లో అభ్యర్థలను ప్రకటించిన కాంగ్రెస్ పెద్దపల్లి సహా పలు సీట్లపై ఇంకా వివరాలు వెల్లడించలేదు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయనున్న తమ అభ్యర్థులను బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటికే ప్రకటించాయి. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంతవరకు తేల్చకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొన్నది. రాష్ట్రంలో పెద్దపల్లితో పాటు నాగర్‌కర్నూల్, వరంగల్ నియోజకవర్గాలను షెడ్యూల్ కులాలకు చెందిన వారికి రిజర్వు చేయడంతో కుల సమీకరణాల దృష్ట్యా ఏయే సామాజిక వర్గానికి ఈ మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేయాలనే విషయమై పార్టీ అధిష్ఠానం మల్లగుల్లాలు పడుతున్నది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు పలువురి నాయకుల పేరిట పార్టీ పరంగా క్షేత్రస్థాయిలో సర్వే కూడా చేయించినట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడినుంచి పార్టీ టికెట్ ఆశించిన టీపీసీసీ కార్యదర్శి, నేతకాని సామాజిక వర్గానికి చెందిన గొమాసే శ్రీనివాస్ నేత తనకు టికెట్ రాదని గమనించి బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన మూడు రోజులకే బీజేపీ టికెట్ సాధించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మాల సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఇకపోతే నాగర్ కర్నూలులో బిఎస్పీకి బిఆర్ఎస్ మద్దతుగా నిలిచింది. బిఎస్పీకి హైదరాబాద్, నాగర్ కర్నూలు సీట్లు కేటాయించారు. వరంగల్‌లో కూడా బిఆర్ఎస్ అభ్యర్థిని కెసిఆర్ ప్రకటించారు. మూడు ఎస్సీ నియోజకవర్గాలకు ఇక సీట్లు పూర్తియనట్లే. ఇప్పటికే ఆయా నియోజకవర్గాలు పర్యటిస్తూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. పెద్దపల్లి టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికే ఇవ్వాలంటూ ఆ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. పలు వేదికల మీద నుంచి వాళ్లు గళం విప్పుతున్నారు. ఈనెల మొదటి వారంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున డప్పుల ర్యాలీ నిర్వహించారు. తాజాగా పెద్దపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు.మూడు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ టికెట్ ఎవరికి వచ్చినా గెలుపు నల్లేరు మీద నడకేనని భావిస్తున్న ఆశావహులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణ, నేతకాని సామాజిక వర్గానికి చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేష్ నేత, మాదిగ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ పి సుగుణకుమారి, పార్టీ నాయకులు ఊట్ల వరప్రసాద్, ఆసంపల్లి శ్రీనివాస్, గజ్జెల కాంతం, పెర్క శ్యామ్ తదితరులు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వరంగల్, నాగర్ కర్నూల్ నియోజకవర్గాల్లో ఏ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇస్తారో, దానిని బట్టి ఇక్కడ అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేత ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఆయన కూడా పార్టీ టికెట్ కోసం సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగురవేస్తాం





- **మచ్చలేని నేత కోప్పుల ఈశ్వరన్న.**
- **రామగుండం మాజీ శాసనసభ్యులు జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 15/అక్షరం న్యూస్:

పెద్దపల్లి పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగురవేద్దామని మచ్చలేని నేత కోప్పుల ఈశ్వరన్న గెలిపుకోసం గులాబీ సైనికులంతా కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.స్దానిక తిలక్ నగర్లో విశ్వం కమ్యూనిటీ హాల్లో బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డ ఈశ్వరన్నకు మద్దతుగా నిలువాలన్నారు.బిఆర్ఎస్ నాయకులు ప్రజలతో చర్చ పెట్టాలి.ప్రజలకు ధైర్యం నింపాలన్న?రు.100 రోజులైనా 6 గ్యారెంటీల అమలు కాలేదన్నారు. మచ్చలేని మన ఈశ్వరన్న ప్రతిపక్షకాలు ఆసత్య ఆరోపణలు చేసే అవకాశం ఉందని వాటిని తిప్పికోట్టాలి. నిజమైన గులాబీ సైనికులంతా బీఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నారని గులాబీ జెండాను కపాడుకుందాం ఈశ్వర్ అన్న ఎంపీగా గెలిస్తే రామగుండం మరింత అభివృద్ధి జరిగుతుందని స్మార్ట్ సిటీగా మారుతుందన్నారు.కొప్పుల ఈశ్వర్ అన్న గెలుపుకోసం కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ బోడ్డు రజిత బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పి.టి.స్వామి నడిపెల్లి మురళీధర్ రావు బోడ్డు రవీందర్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ పిల్లి రమేష్ గాధం నందు లక్ష్మి నూతి తిరుపతి ఇనుముల సత్యం కౌటం బాబు నారాయణదాసు మారుతి ఆడప శ్రీనివాస్ జక్కుల తిరుపతి కుడుదుల శ్రీనివాస్ గుంపుల ప్రశాంత్ కొడి రామకృష్ణతోకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమది ప్రజాప్రభుత్వం..గడీల పాలన కాదు

- **ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం**
- **సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం**
- **సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు.

అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుం టున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.

అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించా మన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటు న్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోం ది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. తమపార్టీతో కలిసి నడిచేందుకు సిద్దమవుతు న్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. మున్ముందు ప్రజాసంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడతామని పొంగులేటి చెప్పారు. తమది ప్రజాప్రభుత్వమని, గడీల ప్రభుత్వం కాదన్నారు.

# ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- **ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం**
- **మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం**

న్యూఢిల్లీ,మార్చి15అక్షరం న్యూస్:

వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా



ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్‌టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతున్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే

గత పదదేళ్ల కాలం గడిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక ఆర్థిక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్ట లేదు. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. మంచిరోజులు ముందు న్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వల్ల ప్రజలకు మంచిరోజులు పోయాయి. ప్రధాని మాటల్లో మాత్రమే వినిపించే 'అచ్ఛేదిన్' ప్రజలను దుర్భర పరిస్థితుల్లోకి నెట్టిందని గుర్తించడం లేదు. ప్రస్తుతం పరిస్తితులు మాత్రం దేశాన్ని కలవరపెడు తున్నాయి. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడంలేదు. ద్రవ్యోల్బణం అదుపు కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించి నరేంద్ర మోడీకి మరోమారు అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. కేంద్ర సర్కారు ఉరుము లేని పిడుగులా పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించిన కారణంగా.. ఆ తర్వాత పరిణామాలు దేశ ప్రజలతో పాటు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద నోట్లరద్దు వల్ల ప్రజల ప్రాణాలు పోవడం, కంపెనీలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతినడం తప్ప ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. ఇంట్లో ఉండే మహిళలు అత్యవసర సమయంలో ఖర్చు పెట్టుకొనేందుకు చేసే పొదుపు కూడా ఆవిరయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. నిజానికి ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలు, చర్యలు దేశ ప్రగతికి, మెరుగైన జీవితానికి ఉపయోగపడాలి. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడాలి. కానీ మోడీ తీసుకుంటున్న ఏ నిర్ణయం కూడా ప్రజల జీవితాలను మెరుగు పరిచేలా లేదు. ప్రజల నడ్డివిరిచే నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే ప్రజల నిర్ణయాలకు పాలకులు బలికాక తప్పదు. ఈ విషయాలను గమనించి అధికార, విపక్ష పార్టీలు చర్చకు పెట్టాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు.

# నిజాం అరాచకాలకు అద్దం పట్టిన రజాకార్ చిత్రం

హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చింది, కానీ హైదరాబాద్‌కి మాత్రం స్వాతంత్య్రం రాలేదు. హైదరాబాద్‌తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతం నిజాంల పాలనలో వుండింది. ఖాసిం రజ్వీ నిజాం పాలనలో రజాకార్ సైన్యాన్ని ఏర్పాటు చేసి, హిందూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా.. హైదరాబాద్‌ని భారతదేశంలో విలీనం కాకుండా అడ్డుకున్నాడు. నిజాం పాలనకు, రజాకార్ సైన్యానికి తెలంగాణ ప్రజలు ఎదురొడ్డి చేసిన పోరాటమే 'తెలంగాణ విముక్తి పోరాటం'. ఖాసిం రజ్వీ స్థాపించిన రజాకార్ సైన్యం ప్రజలపై ఎటువంటి ఘాతుకాలకు పాల్పడింది, దానికి ప్రజలు ఎలా ఎదురుతిరిగారు, అప్పటి భారత ప్రభుత్వం ఎలా స్పందించింది? అనే నేపథ్యంలో తీసిన సినిమా ఇది. యాట సత్యనారాయణ దర్శకుడు, గూడూరు నారాయణ రెడ్డి నిర్మాత. చరిత్ర ఆధారంగా తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా దేశంలోని సంస్థానాలను, రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ హైదరాబాద్ రాజు నిజాం మాత్రం ఒప్పుకోకుండా స్వంతత్రంగా వ్యవహరించాలని అనుకుంటాడు. ఖాసిం రజ్వీ అతని ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్ సైన్యంతో, అప్పటి నిజాం ప్రధాని లాయక్ అలీ ఖాన్ తో హైదరాబాద్‌ను పాకిస్తాన్ దేశం సహాయంతో తుర్కిస్తాన్‌గా మార్చడానికి ఒక కుట్ర పన్నుతాడు. అందుకు తమ రాజ్యంలోని హిందూ ప్రజలని హింసించి, వారిపై అనేకరకాలైన దాడులు చేస్తూ, వాళ్ళని మతం మార్చుకోవాల్సిందిగా ఒత్తిడి తెస్తాడు. తెలుగు, కన్నడ, మరాఠీ లాంటి అనేక భాషలను నిషేధించి కేవలం ఉర్దూ మాత్రమే ఉండాలని చట్టం తెస్తాడు. తమకి ఇష్టమొచ్చిన రీతిలో ప్రజలపై పన్నులు విధిస్తూ, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ సైన్యం ఒక మారణహోమాన్ని సృష్టిస్తుంది. వారికి ఎదురు తిరిగిన గ్రామాలను స్మశానవాటికలా తయారు చేస్తారు. అప్పటి భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలన చేస్తున్న మారణ కృత్యాలను తెలుసుకొని సైనిక చర్యకి పూనుకోవాలని అనుకుంటారు. నిజాం పాకిస్తాన్ సహాయం కోరి, భారత సైన్యం రాకుండా తెలంగాణ ప్రాంత సరిహద్దులన్నింటినీ మూసివేస్తాడు. ఇటువంటి పరిస్థితుల్లో




భారత సైన్యం ఏవిధంగా హైదరాబాద్ చేరుకుంది, ఎలా నిజాం పాలనకి చరమగీతం పాడింది? తెలంగాణ ప్రజలు ఎటువంటి పోరాటం చేశారు? ఇవన్నీ 'రజాకార్' సినిమాలో చూపారు. హిందూ స్త్రీ కనపడితే చాలు అప్పట్లో ఎంత పైశాచికంగా రజాకార్ సైన్యం ప్రవర్తించారు అన్నది చరిత్ర పుటల్లో చెప్పే సత్యాలు. ఈరోజుకి మన పూర్వీకులని అడిగితే చెబుతారు. మత మార్పిడులు, అనేకరకాలైన పన్నులు, మాటవినని ప్రజలను చిత్ర హింసలకు గురిచేయడం, సజీవ దహనాలు, ఒకటేమిటి రజాకార్ సైన్యం ఒక మారణహోమం సృష్టించింది. అవన్నీ దర్శకుడు వెండితెరపై కళ్ళకు కట్టినట్టుగా చూపించాడు. తెలంగాణ ప్రజలనుండి ఒక్కొక్క నాయకుడు రజాకార్ సైన్యానికి ఎదురొడ్డి నిలబడటం, ప్రజాసమీకరణ చేయడం, చివరికి సైన్యం చేతిలో ఓడిపోవటం, అవన్నీ దర్శకుడు చక్కగా చూపించగలిగాడు. అలాగే భైరాన్ పల్లె గ్రామ వాసుల సాయుధ పోరాటం.. ఈశ్వరయ్య, గండయ్య టీమ్ నిజాం ప్రభువుపై బాంబు దాడి, ఇవన్నీ బాగుంటాయి. ఇది అందరికీ తెలిసిన కథే అయినా, కమ్యూనిస్టుల పాత్ర కూడా కీలకం. మొత్తం మీద దర్శకుడు యాట సత్యనారాయణకి కథపై పట్టుతో వున్నది వున్నట్టుగా తీసి చూపించడంలో కృతకృత్యులయ్యారు. ఇక నటీనటుల విషయానికి వస్తే ఖాసిం రజ్వీ పాత్రలో రాజ్ అర్జున్ ఆ పాత్రలో జీవించేశాడనే చెప్పాలి. హావభావాలు, అతని నటన, అసలు నిజంగా ఖాసిం రజ్వీ తెరమీద కనిపించాడు అన్నంత అద్భుతంగా పోషించారు. అతని చేత అంతలా చేయించిన దర్శకుడిని ప్రశంసించాలి. అలాగే నిజాంగా మకరంద్ దేశ్ పాండే ఆ పాత్రలో ఒదిగిపోయాడు. వల్లభాయ్ పటేల్‌గా రాజ్ సప్రూ మంచి ప్రతిభ కనపరిచాడు. జాన్ విజయ్ నిజాం ప్రధానిగా పరవాలేదు అనిపించాడు. ఇక చాకలి ఐలమ్మగా ఇంద్రజ చేసిన పాత్ర మెరిసింది. రాజా రెడ్డిగా బాబీ సింహ ఒక ముఖ్య పాత్రలో వచ్చి తళుక్కున మెరుస్తాడు. అనసూయ పాత్ర చిన్నదే అయినా, ఒక బతుకమ్మ పాటలో కనిపించడమే కాకుండా, తరువాత వచ్చే సన్నివేశంలో చేసిన నటన హైలైట్ అని చెప్పాలి. నటి వేదిక సంతవ్వగా కనబడుతుంది. ప్రేమ కూడా ఒక మంచి పాత్ర చేసింది. ఇలా నటీనటులు అందరూ ఎంతో చక్కగా నటించబట్టి సినిమా ఎంతో ఆసక్తికరంగా సాగిందని చెప్పాలి. నిజాం పాలనకు, ఖాసిం రజ్వీ తన రజాకార్ సైన్యంతో చేసిన మతోన్మాద మారణ హోమానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఎటువంటి సాయుధ పోరాటం చేశారు, ప్రజలు ఎలా తిరగబడ్డారు అనేది చరిత్ర పుటల్లో, పుస్తకాల్లో వున్న కథకి అద్భుతమైన తెర రూపం ఇచ్చాడు దర్శకుడు యాట సత్యనారాయణ.

## మంచి సినిమా అయితే ఆడుతుంది

**సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ**



హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్టీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్దాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

## హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్




హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొంద నుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతో ంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.



## రామ్‌చరణ్ మూవీ పేరు అదేనా ?

హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

స్టార్ హీరో రామ్ చరణ్- బుచ్చిబాబు కాంబోలో ఓ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన వచ్చి చాలా రోజులైంది. దీంతో అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన వార్తను రామ్ చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు మార్చి 20న ప్రకటించనున్నారట. ఆరోజే పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఈ టైటిల్‌ను ఎన్టీఆర్ సినిమా కోసం బుచ్చిబాబు రిజిస్టర్ చేశారని.. ఇప్పుడు అదే పేరును రామ్ చరణ్ సినిమాకు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది.

కియారా అద్వాణీ హీరోయిన్. దీని షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

## వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి

హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:



టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.

# ఆనంద్ దేవరకొండ బర్త్‌డే

### డ్యూయెట్ సినిమా నుంచి లుక్ విడుదల

హైదరాబాద్,మార్చి15అక్షరం న్యూస్:

ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు.

రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది.

మార్చి15

శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## గోదావరిఖని లేబర్ కార్యాలయంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 15 అక్షరం న్యూస్:** గోదావరిఖని లేబర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ఉన్నారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ జనరల్ సెక్రెటరీ కుసుమ సురేష్ ఏర్పాటుచేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ లేబర్ కార్యాలయం పై కొంతమంది పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి ఆరోపణలు మానుకోవాలన్నారు.ఇప్పుడున్న లేబర్ అధికారి సకాలంలో మా కార్మికులకు లేబర్ కార్డు క్లెయిమ్స్ రూపాయి ఆశించకుండా సకాలంలో అందిస్తున్నారని అన్నారు.ఇంతకు ముందున్న అధికారి ఆఫీస్ కి వెళ్లిన పనులు జరిగేవి కావని, ఇప్పుడున్న అధికారి ఒక ఫోన్ కాల్ తోనే స్పందిస్తూ కార్మికుల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరగా పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలను మానుకోవాలని ఇతవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బైరి శంకర్, జిల్లా కార్యదర్శి కుమ్మం లక్ష్మీనారాయణ ,వెంగళ రాములు, కోయాడ సంపత్ ,గాదె సారయ్య, రోడ్డు రాములు, రాయమల్లు సంతోష్ విష్ణువర్ధన్ రోశయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటికి తడి పొడి చెత్తపై అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు






**కరీంనగర్/సైదాపూర్, మార్చి16 (అక్షరం న్యూస్):** మండలంలోని లస్మన్నపల్లిలో వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటా తడి చెత్తను,పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లకు ఇవ్వడం పైన,మరుగుదొడ్ల నిర్వహణ పైన, పొగాకు ఉత్పత్తులు (గుట్కా) నిర్మూలన పైన ఇంటింటా అవగాహన కల్పించారు. క్యాంపు నిర్వహణలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం రైతులకు కంపోస్ట్ ఎరువుల తయారీ గురించి విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంతో అధిక దిగుబడిని సాధించే విధంగా రైతులు కృషి చేయాలని విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతల నిర్మాణం ,ఆర్గానిక్ పద్ధతిలో కాయగూరలు పండ్ల తోటలు సాగు చేసినట్లయితే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చు అని అవగాహన కల్పించారు. వలసలను నిర్మూలించి గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఉపాధి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గాజుల శ్రీలక్ష్మి ,మాజీ సర్పంచ్ కాగిత రాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జేట తిరుపతి,కోఆర్డినేటర్ అశోక్ ,పోతిరెడ్డి హరీష్,కూన కోమల,చల్లూరి సతీష్,రజిత, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ నిర్ణయం హర్షనీయం

**- మండల మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపకులు అజయ్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 15 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మున్నూరు కాపు సంఘం మండల వ్యవస్థాపకులు ఆరకాల అజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ను ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం కార్పొరేషన్ లు ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. మున్నూరు కాపు కుటుంబాలకు హార్థిక చేయూతని అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు ఇవ్వాలని, నిధులు ఉంటేనే మున్నూరు కాపుల అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. దేశ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మున్నూరు కాపుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలన్నారు.

## లెక్చలర్ ఉద్యోగం పొందిన తల్లపరెడ్డి వెంకటరెడ్డిని సన్మానించిన సిపిఎం తల్లాడ మండల నాయకులు



**ఖమ్మం/ తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల ప్రభుత్వ లెక్చరర్ ఉద్యోగం పొందిన తలపరెడ్డి వెంకటరెడ్డిని సిపిఎం తల్లాడ మండల కమిటీ సన్మానించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈమధ్య జరిగిన పోటీ పరీక్షల్లో ఎక్కువమంది అభ్యర్థుల పోటీలో జనరల్ కేటగిరీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించటం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనలో వెనుకబడి ఉన్నాయని ప్రతి సంవత్సరం క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలని ఉద్యోగం కోసం ఎదురుచూసే అభ్యర్థులందరూ దానికి అనుగుణంగా సన్నద్ధమవుతారని అన్నారు. ప్రభుత్వాల విధానాల వల్ల అనేకమంది అభ్యర్థులు కోచింగ్ సెంటర్ల లో డబ్బులు వెచ్చించి నష్టపోతున్నారని చివరికి ఉద్యోగం రాక అప్పుల పాలై చెడు వ్యసనాలకు బలవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు, చల్లా నాగేశ్వరరావు, రాజబోయన సైదులు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, దూళ మురళి, తల్లపరెడ్డి రమణారెడ్డి, రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ బద్దం నిర్మల, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి ఎన్టిపిసి ఉద్యోగుల అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

**- ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్... అధ్యక్షులు బాబర్**




**జ్యోతి నగర్ మార్చ్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఐ ఎన్ టి సి మాత్రమే పరిష్కరిస్తుందని ఐఎన్టీయూసీ అనుబంధ ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బాబర్ సలీం పాషా అన్నారు. ఇటీవల మహారాష్ట్ర మౌద ఎన్టిపిసి లో జరిగిన ఆరవ ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా ఎన్నికైన బాబర్ సలీం పాషను శుక్రవారం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని గుర్తింపు యూనియన్ కార్యాలయంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారి కనుకయ్య నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్టిపిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రమోషన్ పాలసీ ఫాస్ట్ ట్రాక్ ప్రమోషన్లు ఎస్ ఎల్ పి సి తదితర సమస్యలపై ఎన్టిపిసి యాజమాన్యంతో పోరాడి సాధిస్తామని అన్నారు. 44 సంవత్సరాలుగా కార్మిక జీవితంలో అనేక ఎత్తుపల్లాలు చవిచూసి చివరికి ఆల్ ఇండియా ఎన్ టి పి సి వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడానికి సంజీవరెడ్డి ఆశీస్సులు కార్మిక వర్గ దీవెనలు ఐఎన్టీయూసీ కార్యకర్తల నాయకుల బలమే ముఖ్య కారణం అని అన్నారు. జాతీయ ఐ ఎన్ టి సి అధ్యక్షులు సంజీవరెడ్డి ఎంతో దురదృష్ట కలవాడని కార్మిక వర్గానికి ఆయన ఒక నాయకుడిగా దొరకడం అదృష్టం అని అన్నారు. దూర దృష్టితో చేసిన ఎన్నో ఒప్పందాలు తో ఆయన ప్రపంచ కార్మిక నాయకుడు అయ్యాడని అన్నారు. ఆయనకు ప్రత్యామ్నాయం మరొకరు లేదని కొనియాడారు. తన జీవితంలో చివరి రక్తం బొట్టు ఉన్నంతవరకు ఎన్టిపిసి ఉద్యోగుల కోసం సంఘటిత ఆ సంఘటిత కార్మికుల కోసం పనిచేస్తానని బాబర్ సలీం పాషా చెప్పారు. ఈ సమావేశంలో కొత్తగా ఫెడరేషన్ కార్యవర్గంలో ఎంపికైన నాయకులు వెంకటస్వామి కందుల స్వామి ఆరెపల్లి రాజేశ్వర్ సందినేని గోపాలరావు వేముల కృష్ణయ్య పెనుగొండ శ్రీనివాస్ భాస్కర్, సత్యనారాయణను బాబర్ సలీం పాషా శాలువాలతో సత్కరించారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు గణపతి సమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఏ రహీం బాబర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీసీ నాయకులు డి రవికుమార్ కోశాధికారి శ్రీనివాస్ కమలాకర్ రావు జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి రాజ నరసయ్య సంజీవరెడ్డి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు .

# మరణించినా.. ఆయన చూపు సజీవం..!





**-నేత్రదానంతో ఇద్దరికి చూపునిచ్చిన భూమయ్య**
**-నేత్రాలను సేకరించిన ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్**
**-నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన మాజీ జెడ్పిటిసి, సదాశయ ఫౌండేషన్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 15 అక్షరం న్యూస్:** తండ్రి మరణించిన దుఃఖంలో కూడా.. మరో ఇద్దరికి వెలుగులు ప్రసాదించడానికి రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని కొడుకులు ముందుకు వచ్చి తండ్రి నేత్రాలను దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు.దింతో ఆ నాన్న సజీవంగా లేకున్నా.. చూపు మాత్రం మరో ఇద్దరి దేహంలో సుజీవంగా ఉన్నాయి.నేత్రదానం చేసి మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. కలవచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య శుక్రవారం స్వర్గస్తులవగా భౌతికంగా తమ మధ్య లేకున్నా తన నేత్రాలు సజీవంగా ఉండాలని, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలానే సదుద్దేశంతో వారి కుమారుడు కుమార్ మరియు కుటుంబ సభ్యులు నిర్ణయం మేరకు నేత్ర దానం చేయడానికి సిద్ధమై మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి కి తెలుపగా వెంటనే సదాశయ ఫౌండేషన్ వారికి సమాచారం అందించిన వెంటనే నేత్రలు సేకరణ చేయుటకు టెక్నీషియన్ లక్ష్మణ్ ను పంపడం జరిగింది.ఫౌండేషన్ సభ్యులు నుక రమేష్ సమ్మయ్య ,టెక్నీషియన్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ కి పంపడం జరిగింది. ఇంత బాధలో కూడా చూపులు కోల్పోయిన వారికి చూపు అందించాలనే సద్దేశంతో నేత్రాలు దానం చేయుటకు గొప్ప నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులకు , వెంటనే స్పందించిన సదాశయ ఫౌండేషన్ కి గంట వెంకటరమణ రెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంతుల సురేష్, రేండ్ల వెంకటస్వామి, బుస అజయ్, కురుమల్ల రాజయ్య, బిరుదు సంతోష్ పాల్గొన్నారు.

# విద్యాతత్పరునికి విశిష్ట డాక్టరేట్..!

**- విద్యా వ్యవస్థకు మూల స్తంభంగా నిలుస్తున్న వికాస్ రవి కుమార్.**
**- పేద విద్యార్థుల సక్సెస్ హృదయ స్పందనగా కళాశాల డైరెక్టర్.**
**- రాష్ట్ర రాజధానిలో "నాగండ్ల"కు సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం.**
**- గోదావరిఖని"ఎడ్యుకేషన్ డైమండ్"గా పలువురిచే ప్రశంసలు.**
**- చదువుల"మహర్షి"కి విద్యార్థులు,తల్లిదండ్రులు, లెక్చరర్ల ఘనమైన శుభాకాంక్షలు.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 15/అక్షరం న్యూస్:** విద్యాతత్పరునికి విశిష్ట డాక్టరేట్ ప్రదానం చేశారు. హెూలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ (హెచ్ఎస్సియు) బృందం.విద్యా వ్యవస్థకు మూల స్తంభంగా నిలుస్తున్న వికాస్ రవి కుమార్ సమాజంలో నిస్వార్థంగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ పొందారు. పేద విద్యార్థుల సక్సెస్ హృదయ స్పందనగా కళాశాల డైరెక్టర్ ప్రాథమిక విద్యాభ్యాసం సింగరేణి పాఠశాలలో 1992వ సంవత్సరంలో పూర్తిచేసి,ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం హుజురాబాదులోని శాతవాహన కళాశాలలో, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ వివిధ యూనివర్సిటీలలో పూర్తిచేసి విద్యా విలువలు తెలిసినటువంటి విద్యావేత్తగా మొదటి ఉద్యోగ జీవితం ఒక చిన్న ప్రైవేటు కళాశాలలో క్లర్క్ గా ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ.... అదే కళాశాలను దత్తత తీసుకొని సుమారు 11 సంవత్సరాల చరిత్రలో ఎంతోమంది విద్యార్థులను లాయర్లు, ఇంజనీర్లు, డాక్టర్లు, వ్యాపారవేత్తలు, పోలీసులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులుగా తీర్చిదిద్ది వారి ఉన్నత స్థానానికి మెయిన్ పిల్లర్ గా విద్యా సేవలు అందించిన నాగండ్ల రవికుమార్ వివిధ రంగాల సేవలకు గుర్తింపునిస్తూ గురువారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో హెూలీ స్పిరిట్ క్రిస్టియన్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చైర్మన్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ మమత, డాక్టర్ అబ్రహం అందించిన గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల గోదావరిఖనిలోనే కాకుండా దాదాపు రాష్ట్రమంతటా కూడా హర్షాతిరేఖాలు ఘనంగా వ్యక్తం అవుతున్నాయి. గోదావరిఖని "ఎడ్యుకేషన్ డైమండ్"గా పలువురిచే ప్రశంసలు అందుకుంటున్నారు. ఇక కళాశాల విషయానికి వస్తే.... విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, గురువుకి, విద్యారత్నకి, విద్యా డైమండ్, విద్య కుసుమానికి, విద్యా తత్పరునికి, విద్యా మహర్షికి ఘనంగా స్వాగతం పలికి సన్మాన సత్కారాల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు.

# ఆరు గ్యారంటీలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలి

**- మున్సిపల్ కార్యాలయంలోని ఆన్ లైన్ సెంటర్ ను సందర్శించిన డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.15/ అక్షరం న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కింద 500 రూ"లకు గ్యాస్ పంపిణీ ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన 200 యూనిట్ ల లోపు ఉచిత విద్యుత్ పథకం, 500 రూ"లకు గ్యాస్ పంపిణీ దరఖాస్తు ఆన్ లైన్ ప్రక్రియలో గ్యాస్ పంపిణీ ప్రక్రియకు సాంకేతిక లోపం తలెత్తడంతో లబ్దిదారులు కొత్వాలతో ఫోన్ లో విషయాన్ని వివరించగా ఆయన వెంటనే దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఏ. స్వామి తో పాటు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తలెత్తిన సాంకేతిక సమస్యను నివారించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందిచడమే కాంగ్రెస్ లక్ష్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ. స్వామి, డి. ఇ. మురళి, మేనేజర్ తంబళ్ల ప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్డిఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, ఎస్.కె. చాంద్ పాషా, కాపా శ్రీను, సూర్య కిరణ్, చెరుకుపల్లి భరత్, బట్టు వీరు, బట్టు ప్రవీణ్, పెటేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నల్ కార్మికులకు పైస్థాయి ఉద్యోగ మేళా

- సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీ కి పిలుపు..
- విద్యార్హతలున్న బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు గొప్ప వరం!
- 10 రకాల అధికార, 9 రకాల టెక్నికల్ పోస్టుల భర్తీకి ఆహ్వానరీ!
- పై స్థాయి ఉద్యోగాల కోసం చూసే యువ కార్మికులకు మహదవకాశం !
- సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్.



**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి,మార్చి 15 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్ లుగా,జనరల్ మజ్దూర్లుగా భూగర్భ గనుల్లో పని చేస్తున్న విద్యావంతులైన యువ కార్మికులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందటానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది. వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ కోసం సంస్థలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హెూదా పోస్టులు కాగా,782 టెక్నీషియన్ కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి .కారుణ్య నియామక ద్వారా ఉద్యోగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భ గనులలో బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది. గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఏ పని ఉంటే ఆ పని చేయడానికి ఈ బదిలీ వర్కర్ లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు, ఇంజనీరింగ్ లో డిగ్రీ, పీజీ చేసినవారు, పాలిటెక్నిక్ డిప్లమో,ఐటిఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు. వీరంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యా అర్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం జరిగింది. దీనిపై సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ కేవలం 20 రోజు ల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలుగల కార్మికులకు గొప్ప వరంలాంటివి. ఎంతోకాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి దరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కంపెనీ ప్రకటించిన ఇంటర్నల్ ఉద్యోగాలలో అధికారపోస్టులకి ప్రకటించిన వాటిలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ జే ఎమ్ ఈ టీ పోస్టులు 100, జూనియర్ మైనింగ్ ఆఫీసర్ 87 పోస్టులు, జూనియర్ మెకానికల్ పోస్టులు 28 ,జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎలక్ట్రికల్ 21 పోస్టులు ,మైనింగ్ గ్రాడ్యుయేట్ 22 పోస్టులు, అండర్ మేనేజర్ 20 పోస్టులు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ 6 పోస్ట్ లు ఉన్నాయి. అలాగే కార్మికుల కేటగిరి నుండి ఏకంగా 782 పోస్టులు ఉన్నాయి. వీటిలో క్లర్కుల పోస్టులు 360, ఎలక్ట్రీషియన్ ట్రైని 133 పోస్టులు, ఫిట్టర్ ట్రైని 123 పోస్టులు ఇంకా పలు ఉద్యోగాలలో ఖాళీలు ఉన్నాయి. పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్ బలరామ్ ఇప్పటికే కార్మికుల్ని కోరారు. ఇచ్చిన రెండు నోటిఫికేషన్లలో తగిన అర్హత గల ఉద్యోగాలకు ఇన్ సర్వీస్ కార్మికులు దరఖాస్తులు పెట్టుకోవడం ప్రారంభించారు.

**599 ఎక్స్టర్నల్ పోస్టుల్లో కూడా అవకాశం**

ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు సింగరేణి సంస్థ ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా కూడా 599 పోస్టుల భర్తీకి రెండు ప్రకటనలు జారీ చేసింది. వీటిలో మొదటి ప్రకటనలో 272 ఉద్యోగాలు, రెండో ప్రకటనలో 327 ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరింది. అయితే ఈ ఎక్స్టర్నల్ ఉద్యోగాలు కూడా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఈ విధంగా అనేకమంది ఇన్ సర్వీసు అభ్యర్థులు ఎక్స్టర్నల్ పరీక్షల లో కూడా తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం ఉద్యోగానికి దరఖాస్తు చేసి పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విధంగా చూస్తే సింగరేణి సంస్థలో పనిచేసే ఇంటర్నల్ అభ్యర్థులకు 1585 ఉద్యోగాల కోసం పోటీపడి అవకాశం లభించిందని పేర్కొనవచ్చు సాధారణంగా ఇతర కంపెనీలలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున ఇంటర్నల్ అభ్యర్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. సింగరేణి చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వ వారి ఆదేశం మేరకు పెద్ద ఎత్తున ఖాళీలు గుర్తించి నోటిఫికేషన్లు జారీ చేశామని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.ఉన్నత స్థాయి చదువులు డిగ్రీలు కలిగి ఉన్న ఇన్ సర్వీస్ కార్మికులకు ఇది గొప్ప అవకాశం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పరీక్షల వేల ఒత్తిడిని ఓడిస్తే మీరే విజేత

- పరీక్షల సీజన్ మొదలైంది...ఈ నెల 18 నుండి 10వ తరగతి పరీక్షలు
- పరీక్షల వేళల్లో విద్యార్థులు కంటి నిండా నిద్ర....పోషకాహారం తీసుకోవాలి
- కొద్దిపాటి చిట్కాలతో పరీక్షల ఒత్తిడిని జయించే అవకాశం
- ఎం.ఎస్.సాదిఖ్ అహ్మద్, డైరెక్టర్ సైకాలజీ హబ్ తెలంగాణ, ప్రముఖ సైకాలజిస్ట్





**ఖమ్మం జిల్లా/ కమాన్ బజార్/ మార్చి.15/ అక్షరం న్యూస్:** విద్యార్థుల్లో నిఘూడంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సమాజానికి మంచి పౌరుడిని అందించి, జాతి సంపదను సమూన్నతంగా పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన నిచ్చెనలే పరీక్షలు. విద్యార్థి సంవత్సరమంతా చదువుకున్న చదువుకు ఫలితంగా మార్కులనే ధాన్యరాసులు మెమో రూపంలో అందుతాయి. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలో సానుకూల దృక్పదాన్ని అలవర్చుకోవాలి. పరీక్షలు అనే భయం పక్కన పెట్టి నిర్దేశించుకున్న సమయం ప్రకారం చదువుకోవాలి. పరీక్షలు ముగిసే వరకు ఆరోగ్యంపై దృష్టి పెట్టి సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. ఎండల తీవ్రత పెరగడంతో పరిశుద్ధమైన నీటిని తాగుతూ ఉండాలి. నిరంతరాయంగా చదవకుండ ప్రతి 40 నిమిషాలకు ఒకసారి 5 నిమిషాలు బ్రేక్ తీసుకోవాలని ఖమ్మం నగర ప్రముఖ సైకాలజిస్ట్ ఎమ్మెస్ అహ్మద్ సూచిస్తున్నారు.

**సంగీతం వినడం మిత్రులతో పరిమితమైన సమయం గడపడం మంచిదే.**

పరీక్షలప్పుడు సానుకూల దృక్పథంతో, విద్యార్థి మెదడు ఇంకా శరీరం చురుగ్గా పని చేయాలంటే పోష్టికాహారం అవసరం. తాజా పండ్లు కూరగాయలు ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని ఎంచుకోవాలి. విజయం అనేది కేవలం చదువు మీదనే కాకుండా ఆహారం నిద్ర, విశ్రాంతి, సానుకూల దృక్పథం లాంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. సులభంగా జీర్ణం కానీ ఆహారం ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు, ఐస్ క్రీమ్ లాంటి వాటికి దూరంగా ఉండాలి. స్మార్ట్ ఫోన్, టీవీ, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లకు దూరంగా ఉండాలి. సాధ్యమైనంత తక్కువ సమయం స్క్రీన్ టైంకు వెచ్చించాలి. మానసిక స్థితిని స్థిరంగా ఉంచుకోవడానికి సరైన నిద్ర, వ్యాయామం, ధ్యానం వంటి వాటిని ఆచరించాలి. సంగీతం వినడం మిత్రులతో పరిమితమైన సమయం గడపడం మంచిదే. పరీక్షలు అయ్యేవరకు పునఃశ్చరణ మంత్రం చాలా ఉపయోగపడుతుంది. విషయాలను బట్టి పట్టకుండా అర్థం చేసుకోని చదివితే బాగా గుర్తుంటాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరీక్షల వేళ అధిక సమయం కేటాయించి విద్యార్థులలో ధైర్యం నింపాలి.
విద్యార్థులను ఇతరులతో పోల్చకూడదు. పరీక్ష సమయంలో ఏడు గంటలు కచ్చితంగా నిద్రపోవాలి. పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మనస్సు ప్రశాంతంగా ఉండేటట్లు చూసుకోవాలి. పరీక్షలు ముగిసే వరకు అనవసరమైన విషయాల జోలికి వెళ్ళకూడదు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు ప్రశాంతమైన వాతావరణం ఉండేటట్లు చూసుకోవాలి. కనీసం 7 గంటల నిద్రపోవాలి. పరీక్షకు గంట ముందుగానే చదవడం మానేసి పరీక్షకు హాజరవ్వాలి. ప్రతిరోజు ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలి.

# పనిభారం తగ్గించాలి వేధింపులు ఆపాలి...

- ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ను పునరుద్ధరించాలి..
- మీడియా సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ నేత బాబు..
- నేటి నుంచి ఖమ్మం లో ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు
- హాజరుకానున్న ఉపముఖ్యమంత్రి భట్టి, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**ఖమ్మం/ తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్):** ఖమ్మం :ఆర్టీసీ కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విధుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాబు తెలిపారు. యాజమాన్యం వేధింపులు కూడా కార్మికులపై పెరిగాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాబు మాట్లాడుతూ ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు.. నిరంకుశంగా నియంతలా వ్యవహరించిన కేసిఆర్ ప్రభుత్వం ట్రేడయూనియన్లను రద్దుచేసిందని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని డిమాండ్చేశారు. 100 రోజుల్లో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ మాత్రం పూర్తికాలేదన్నారు. 2023లోనే విలీన ప్రక్రియ ప్రారంభించిన అపాయింట్మెంట్ డేట్ను ప్రకటించలేదని, ట్రేజరీ ద్వారా వేతనాలు చెల్లించబడటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ తక్షణం అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని బాబు కోరారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించినబాబు 21 శాతం ఫిట్మెంట్ ప్రకటిచడం వలన ఆర్టీసీ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారనిబాబు తెలిపారు. ఆర్టీసీ కారిక్మకులకు 21 శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని ప్రచారం జరుగుతుందని కాని స్వల్పంగానే వేతనాలు పెరిగాయని హెచ్.ఆర్.ఎ. తగ్గితే మళ్ళీ తగ్గుతాయన్నారు. 9 డి.ఎల బకాయిలున్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియనోపోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారతీయ న్యాయ సహిత చట్టంతో డ్రైవర్లు పనిచేయలేని పరిస్థితి ఉందని ఆ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీస్ ప్రయాణీకులు పెరిగారని అందుకు తగ్గట్లు సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు.

**నేటి నుంచి రాష్ట్ర మహాసభలు..**

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 3వ రాష్ట్రమహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదీలలో ఖమ్మంలోని టి.ఎన్.జి.ఓస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డిపోలకు, రీజియన్లకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని ఈమహాసభలలో ఆర్టీసీ కార్మికుల సమస్యను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు బాబు తెలిపారు. మీడియా సమావేశంలో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వెంకటగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. వెంకన్న, రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు, పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్, ఎ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, యూనియన్ నాయకులు బుచ్చిబాబు, బి.వి.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది..

- పచ్చని తెలంగాణను మూడునేళ్లలో ఏడారి చేశారు.
- మాజీ మంత్రి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 15/అక్షరం న్యూస్:** తప్పుడు ప్రచారాలు చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.పచ్చని తెలంగాణను ముడునెలల్లో కాంగ్రెస్ పార్టీ ఏడారిగా మార్చారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.శుక్రవారం తిలక్ నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిత్యం కరెంటు కోతలు, ఎండిన పచ్చని పైర్లు, రైతుల ఇబ్బందులు, త్రాగునీటికి మహిళల ఇక్కట్లుకనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కావాలనే బీ ఆర్ ఎస్ పై తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు.బీ ఆర్ ఎస్ హయాంలో ఎన్నడూ నీటికి ఇబ్బందులు లేవన్నారు.కాంగ్రెస్ వచ్చింది రైతులకు నీళ్ళ కష్టాలు మొదలయ్యాయన్నారు.
రైతులు సాగు నీళ్ళు లేక రోడ్లెక్కుతున్నరన్నారు. కావాలనే నా పైన కొన్ని పత్రికల్లో, సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 15 /అక్షరం న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఉదయం 9:30గంటలకు కూసుమంచి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 10గంటలకు జీళ్లచెర్వులో సీసీ రోడ్లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అక్కడే కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు చెర్వుమాదారంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా ఒంటిగంటకు కైకొండాయిగూడెంలో సీసీరోడ్లకు డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు మహబూబాబాద్ లో జరిగే మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరవుతారని తెలిపారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## నేడు తల్లాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

- విద్యుత్ శాఖ ఏఈ రాజేష్



**ఖమ్మం/తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్):** తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా 16వ తేదీన ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటలవరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వెల్లడించారు. కావున ఆ పీడర్ పరిధిలోని వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం...

- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక అభినందనలు..
- ఖమ్మం ఆర్యవైశ్య సంఘ నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు




**ఖమ్మం/ తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్):** పేద, మధ్యతరగతి ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధి కొరకు అనేక ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఆర్యవైశ్యుల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులందరూ రుణపడి ఉంటారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొదుమూరి మధుసూదన్ రావు మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఎంతోమంది ఆర్య వైశ్యులు పేద, మధ్యతరగతి జీవితాలను గడుపుతున్నారని, వారి సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు. అదేవిధంగా కార్పొరేషన్ విధివిధానాలు కూడా ప్రకటించి ఆర్యవైశ్యుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ సేవాదళ్ అధ్యక్షులు గంగిశెట్టి వెంకటేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు సోమ సత్యనారాయణ, జిల్లా నాయకులు నల్లాల విశ్వేశ్వరావు, డోగిపర్తి నగేష్ కుమార్, మేళ్లచెర్వు హనుమంతరావు, టిఎస్ చక్రవర్తి, కొదుమూరి ఉమేష్, కొదుమూరి భద్రయ్య, మేళ్లచెర్వు కేశవరావు, వెచ్చ చలపతిరావు, ఆకుల శ్రీను, ఎ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోణార్క్ రైల్లో 9 కిలోల గంజాయి పట్టివేత

- గంజాయిపై కటింగ్ చర్యలు తీసుకుంటాం..
- మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి వెల్లడి..




**ఖమ్మం/తల్లాడ మార్చి 15 (అక్షరంన్యూస్):** మధిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్ లో భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 9 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు మధిర ఎక్సైజ్ సీఐ జంపాల రామ్మూర్తి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు రైల్వే జీఆర్పి పోలీసులతో కలిసి కోణార్క్ రైలులో తనిఖీలు నిర్వహించగా, ప్యాకెట్లు గా ఏర్పాటుచేసి తరలిస్తున్న బ్యాగులను గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసారి కు సంబంధించి నిందితులు ఎవరిని గుర్తించడం జరగలేదని తెలిపారు. నిషేధిత మత్తుపదార్థాలు గంజాయి తదితర వస్తువుల సరఫరా వినియోగంపై కఠినంగా వ్యవహరించనున్నామని ప్రజలు వీటిపై తమకు తెలిసిన సమాచారాన్ని తమకు అందించి గంజాయి రహిత ప్రాంతంగా మధిర సర్కిల్ గుర్తించే చర్యల్లో తోడ్పాటున%శీ%దించాలని కోరారు. గంజాయి స్వాధీనం చేసుకున్న టీం లో ఎక్సైజ్ ఎస్సై సి జనార్ధన్ రెడ్డి, ముస్తఫా గోపి రజాక్, నాగరాజు , రియాజ్ తదితరులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండించిన బిఆర్ఎస్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 15/అక్షరం న్యూస్:**(ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం. ఇది కాంగ్రెస్,బీ.జె.పి కలసి కుట్ర చేస్తున్నారు. ఆడబిడ్డ అని చూడకుండా ముందస్తు సమాచారం లేకుండా ఒక తీవ్రవాదిని,దేశద్రోహిని అరెస్టు చేసినట్లు ఒక ప్రజా ప్రతినిధిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యం లో చీకటి రోజుగా భావించవచ్చు.పవిత్ర భారతదేశం లో స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా మోడీ.ఇది ప్రజాస్వామ్యం నియంత పాలన కాదు గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేపడతాం.ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటాం.జిల్లావ్యాప్తంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు అందరు కూడా భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.రేపు ఉదయం 10 గంటలకు గోదావరిఖని చౌరస్తా లో నల్ల జెండాల తో నిరసన ప్రదర్శన ఉంది అందరు రావాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు.

## కడియం కావ్యకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చ్ 15 :** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు డా,,కడియం కావ్యను బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో శుక్రవారం బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ హనుమకొండలోని ఆమె నివాసంలో కలసి పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రాంబాబు, రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ నామాల బుచ్చన్న, శివరాత్రి రాజు, కావటీ రాజయ్య, రాజు సమ్మయ్య నాగేష్,పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజా నాయకులు పార్టీ శ్రేణులు మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులు విద్యార్థులు కోరినట్టుగానే టెట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- విద్యార్థి,నిరుద్యోగుల పట్ల అంకితభావంతో,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశ కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన....
- ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్....



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 15/ అక్షరం న్యూస్ :** డీఎస్సీ కంటే ముందుగానే టెట్ నిర్వహించేందుకు విద్యార్థుల అభ్యర్థనకు తగిన విధంగా జీవోను విడుదల చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,వారి సహచర మంత్రివర్గానికి ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ రాష్ట్ర విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మూడు లక్షల మంది నిరుద్యోగులకు మేలు కలుగుతుందని, ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుందనటానికి ఈ నిర్ణయం నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆలోచనలు వింటుందని మరోసారి రుజువైందని ఆయన అన్నారు.

## వాహనాలు కొనుగోలు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి

- వైరా ఎంవీఐ వరప్రసాద్



**ఖమ్మం/ వైరా మార్చి 15 అక్షరంన్యూస్):** నూతన వాహనాలను కొనుగోలు చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ లో చేయించుకోవాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సూచించారు. శుక్రవారం వైరా రవాణా శాఖ కార్యాలయంలో ఆయన రిజిస్ట్రేషన్ కు వచ్చిన వాహనాలను పరిశీలిస్తూ కార్యాలయంలో వాహనదారులతో మాట్లాడారు. ఇకనుండి వాహన రిజిస్ట్రేషన్ నెంబరు టీఎస్ 04 నుండి మారి టీజీ 04 గా రూపుదిద్దుకుందని తెలిపారు. ఈ వైరా రవాణా శాఖ కార్యాలయం పరిధిలోని ప్రయాణిలు వాహనాలు కొనుగోలు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్లుచేయించుకోవాలని, ఆలస్యం చేస్తే అధిక ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది రాజశేఖర్, నాగేశ్వరరావు, సురేష్, బాబు, ఉన్నారు.

## ఏప్రిల్ 7న ఎన్టిపిసి సీఎండీ గురు దీప్ సింగ్ రామగుండం పర్యటన



**జ్యోతి నగర్ మార్చ్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ ఏప్రిల్ 7న రామగుండం సందర్శించనున్నట్టు తెలిసింది. ఎన్టిపిసి రామగుండం మొదటి దశలోని 200 మెగావాట్ల మొదటి యూనిట్ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రామగుండం ఎన్ టి పి సి లో ప్రత్యేక భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించనున్నారు. అంతేకాకుండా ఎన్టిపిసి లిమిటెడ్ 75 వేల మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని చేరుకోవడం.. మరో విశేషంగా భావిస్తూ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. నాలుగు రోజులపాటు ఉద్యోగులకు అధికారులకు వివిధ పోటీలు కార్యక్రమాలు ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఉత్సవాల ముగింపు రోజు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురు దీప్ సింగ్ హాజరవుతున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాజెక్టులో పలు ప్రారంభోత్సవాలు, 75 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ శంకుస్థాపన అవకాశం ఉంది.

## ఎంపీ నామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..



**ఖమ్మం/ వైరా మార్చి 15 (అక్షరంన్యూస్):** ఖమ్మం పార్లమెంటు సభ్యులు ,పార్లమెంటులో బి.ఆర్.ఎస్ పార్టీ పక్ష నేత ,రాబోయే ఎన్నికలలో పార్టీ అభ్యర్థిగా ఖమ్మం నుంచి పోటీ చేయుచున్న నామా నాగేశ్వరావు కి వైరా పట్టణ, మండల కమిటీ నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని,రాబోయే ఎన్నికలలో మరొకసారి విజయం సాధించాలని మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు ,వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు మండల అధ్యక్షులు శ్రీ బాణాల వెంకటేశ్వరరావు ,పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్ , వైరా మార్కెట్ మాజీ చైర్మన్ పసుపులేటి మోహన్రావు,లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, పట్టణ నాయకులు మాదినేని ప్రసాద్, కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, ఎదునూరి శ్రీను,గుజ్జర్లపూడి దేవరాజ్, మాదినేని లక్ష్మణ్, దాసరి శ్రీనివాసరావు దాసరి శ్రీనివాసరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు, గోపి, రవి ,నందిగామ మనోహర్, జ్యోతి, పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయుటకు రాజకీయ పదవులు ఉండనవసరం లేదు





- ఎమ్మార్వో తాళ్లూరి దామోదర్....
- 10/10 మార్కులు సాధించిన ప్రతీ విద్యార్థి కి 5116/-నగదు ప్రోత్సహకం -సమ్మిగౌడ్ ఫౌండేషన్...
- మండలం లోని అన్నీ ప్రభుత్వ కళాశాలల,పాఠశాలల లో గల 850 మంది విద్యార్థులకు ప్యాడ్ లు,రాత పరీక్ష సామగ్రి పంపిణీ
- సమ్మిగౌడ్ ఫౌండేషన్...
- యువ తరానికి ఆదర్శం సమ్మిగౌడ్ - మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి...
- గొప్ప మనసుతో సాయం అందిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: మాజీ వైస్ ఎంపీపీ అనంత రాములు...
- కష్టం ఏదైనా బాధ ఏదైనా ప్రేమతో పలకరించేవాడే చిలువేరు సమ్మయ్య గౌడ్: మాజీ వార్డు సభ్యులు గండి శ్రీనివాస్...
- ప్రతీ విద్యార్థి గొప్ప ఆలోచనలతో ముందుకెళ్లాలి:ఎస్ జి ఎఫ్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య...
- పేద విద్యార్థులకు నేనున్నానని భరోసా కల్పిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్:పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్..

**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 15/అక్షరం న్యూస్:** సమాజమే దేవాలయము ప్రజలే నా దేవుళ్ళు అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ సేవాగుణం కలిగి పేదలకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా నిరుపేద విద్యార్థులకు కూడా తన వంతు సహాయాన్ని అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సేవా కార్యక్రమాలు చేస్తున్నారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.మండల కేంద్రంలోని కల్వల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ..విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్షయాన్ని చేదించి గమ్యాన్ని చేరుకోవాలని గొప్పగా ఆలోచించి జీవితంలో ఉన్నత స్థానంలో నిలువాలని తన తర్వాత వచ్చే విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.అదేవిధంగా నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని అన్నారు.అంతేగాక చదువు చేదుగా ఉంటుంది కానీ ఇచ్చే ఫలితాలు తీయగా ఉంటాయని అంటూ ఎడ్యుకేషన్ అనేది ఒక పవర్ఫుల్ వెపన్ అని దాని ద్వారా ప్రపంచాన్ని జయించవచ్చు అని సూచిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి10/10 గ్రేడు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసముద్రం మండల తహసిల్దార్ తాళ్లూరి దామోదర్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ సేవా గుణం కలిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ మండల కేంద్రంలోని పాఠశాలలకు కళాశాలలకు 800ల కు పైగా పేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఫౌండేషన్ ద్వారా సమాజానికి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.అదేవిధంగా మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు పరీక్షా విధానంపై పలు సూచనలు చేసి అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఒక గొప్ప లక్ష్యంతో ముందుకెళుతుందని,ఇలాంటి వ్యక్తి ప్రజలకు అవసరమని,తను కోట్లకు అధిపతి కాదని, కష్టపడి సంపాదించిన దాంట్లో పేద ప్రజలకు అదేవిధంగా పేద విద్యార్థులకు సహాయం రూపంలో సదుద్దేశంతో కొంత సహాయాన్ని అందజేస్తున్నారని,ఏమి ఆశించకుండా సమాజ సేవ చేయడం ఉన్నతమైన వ్యక్తి లక్షణమని వయసులో చిన్నవాడైన గొప్ప మనసున్న వ్యక్తి అని ఇలాంటి వాడు అందరికీ అవసరమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ..సేవా గుణంతో ముందుకు వెళుతూ ఎలాంటి దరఖాస్తులు లేకుండా పేద కుటుంబాలకు అలాగే మరణించిన వారికి సహాయాన్ని అందిస్తూ సమస్య అంటే చాలు ఆపద్బాంధవుడిలా అక్కడ ప్రత్యక్షమై రాజకీయ నాయకులు చేయలేని సేవలను కూడా అందిస్తున్న వ్యక్తి అని అలాంటివారు ఈరోజు మన పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు.అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ అనంతరాములు మాట్లాడుతూ..మా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కి సంబంధించిన ఇలాంటి వసతులు కల్పిస్తున్న ఫౌండేషన్ దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ వారు కూడా అందించిన ఈ సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థులంతా ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు మండల కేంద్రంలోని ప్రతి ఊరిలో ప్రతి గడుపాను తట్టే విధంగా అందుతున్నాయని అదేవిధంగా మా గ్రామంలో కూడా ఎవరు చనిపోయిన స్పందించి సహాయాన్ని అందజేస్తున్నారని మా గ్రామం నుండి వారికి ఎల్లవేళలా ఏ విధమైన సహాయాన్ని అందించడానికి మేము ముందుంటామని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ,నిండు నూరేళ్లు ఆ దేవుడు ఆశీస్సులు వారికి ఉండాలని ఉంటాయని కోరుకుంటున్నామన్నారు.అనంతరం ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని,పేదరికంలో ఉన్న పేదలు కానీ,పేద విద్యార్థులకు కానీ ఫౌండేషన్ ను సంప్రదించినట్లయితే వారి యొక్క బంగారు భవిష్యత్తుకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం సమ్మి గౌడ్ 10/10 గ్రేడు సాధించిన విద్యార్థులకు 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తానని చెప్పడం గమనార్హం అని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,రాత పరీక్షకు సంబంధించిన సామగ్రి కిట్టును,ముఖ్య అతిథుల సమక్షంలో ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్ల రవి,ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్ కొండేటి కళాధర్, వీరేందర్,రాజా,మాజీ ఉపసర్పంచ్ పెదగాని రవి,వార్డు సభ్యులు,కొంతం సూర్యనారాయణ,గంటా బాలకృష్ణారెడ్డి,గంట దామోదర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,దినేష్ గౌడ్,రాజు యాదవ్, చంద్రం గౌడ్,వల్లాల యాకన్న,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, ఎం. యాకాంబ్రం,రోజా రాణి,రత్నమాల,జ్యోతి, సదానందం,బాల షో రెడ్డి,నాగేందర్,గ్రామ పెద్దలు,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌కు ఎన్టీపీసీ రామగుండం సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డు







జ్యోతి నగర్ మార్చ్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి రామగుండం లో నీ రిజర్వాయర్లో భారతదేశంలోని అతి పెద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్ పనితీరును గ్రహించి ప్రతిష్టాత్మకమైన సౌర్ ఎనర్జీ ఇంటర్నేషనల్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో శుక్రవారం జరిగిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఈ అవార్డును రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు అందుకున్నారు.ఏఈ అవార్డును సౌర్ ఎనర్జీ గ్రూప్ ఎడిటర్ ప్రసన్న సింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) శ్రీ కేదార్ రంజన్ పాండుకు అందజేశారు. సోలార్ ట్రైల్బ్లేజర్స్ కాన్ఫరెన్స్ మరియు అవార్డులలో ముఖ్య వక్తగా ఈ సందర్భంగా క్లుప్తంగా రామగుండం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ గురించి ఆయన మాట్లాడారు. ఈ అవార్డు రావడం ఉద్యోగుల కృషికి నిదర్శనమని పాండు అన్నారు.

# యాదవ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



- ఐలయ్య యాదవ్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 15 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి యాదవుల తరుపున కృతజ్ఞతలుకార్పొరేషన్ ఏర్పాటు తో యాదవుల సమస్యలు పరిష్కారం గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాదవ ,కురుమ సమస్యలు పరిష్కారం కోసం యాదవ ,కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం అని యాదవ సంఘం రాష్ట్ర నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యాదవ కార్పొరేషన్ ఏర్పాటు కోసం యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని...గత పాలకులు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని పేర్కొన్నారు. యాదవ కార్పోరేషన్ కోసం కృ షీ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తలిపారు యాదవ కార్పొరేషన్ ఏర్పాటు కు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి , మంత్రి ప్రభాకర్ గారికి , మంత్రి శ్రీధర్ బాబు గారికి మారియు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరామనరావు గారికి యాదవ కులస్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారుయాదవ కులస్థులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింతగా ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జీలుక సంతోష్ యాదవ్ , గుండేటి సారయ్య , అసరీ ఎర్రయ , అముల్ల శంకర్ , గుండేటి మల్లయ్య , ఈద రాజయ్య యాదవ్ , బీనవేన చేరలు , బావు కత్యలు , గుండేటి కొమురయ్య , ఈద మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.